



www.aksharamtelugudaily.com

# సుఘం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 1 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 255 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## చింతమడకలో ఓటేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## డిసెంబర్ 3న తేలనున్న ఫలితాలు

**హైదరాబాద్ నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక ఘట్టం పూర్తయ్యింది. అక్కడక్కడ చెదురుమదరు ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ పూర్తయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసిన 2,290 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంల్లో నిక్షిప్తమయ్యింది. ఆ ఫలితం డిసెంబర్ 3వ తేదీన తేలనుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హెూరాహెూరీ పోటీ జరగడంతో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 49 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేయగా, 119 నియోజకవర్గాలకుగాను 119 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఓట్ల లెక్కింపు కోసం ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న పది నియోజకవర్గాలు మినహా మిగిలిన నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 14ం 1 చొప్పున టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న నియోజకవర్గాల్లో లెక్కింపులో జాప్యం జరుగకుండా ఉండేందుకు అధికంగా టేబుళ్లను ఏర్పాటుచేస్తున్నారు. కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, పటాన్‌చెరు తదితర నాలుగు నియోజకవర్గాల్లో 400లకుపైగా పోలింగ్ కేంద్రాలు ఉండటంతో ఈ నియోజకవర్గాల్లో 20ం1 టేబుళ్లు, అలాగే రాజేంద్రనగర్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, కూకట్‌పల్లి, మేడ్చల్ తదితర ఆరు నియోజకవర్గాల్లో 500లకుపైగా పోలింగ్ కేంద్రాలు ఉండడంతో ఈ నియోజకవర్గాల్లో 28ం1 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బ్యాలెట్ల కోసం ప్రత్యేక టేబుళ్లు**

పోస్టల్ బ్యాలెట్ల కోసం ఈసారి ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటుచేయాలని ఈసీ నిర్ణయించింది. ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కూడా పూర్తిచేసేలా ప్లాన్‌చేసింది. ఇందుకోసం 500ఓట్లకు ఒకటి చొప్పున టేబుళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒకవేళ ఈవీఎంల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకుంటే, చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపును నిలిపివేసి ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును పూర్తిచేయాలని, ఆ తరువాతే చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈసారి 119నియోజకవర్గాలకుగాను దాదాపు రెండున్నర లక్షల పోస్టల్ బ్యాలెట్లను జారీచేశారు.



# సాగర్‌పై రగడ

- పోలీసులతో వచ్చి ఏపీ అధికారుల దౌర్జన్యం
- డ్యామ్ సిబ్బందిపై దాడి.. కెమెరాలు ధ్వంసం
- 13వ గేటు వరకు ఆక్రమించి బారికేడ్ల ఏర్పాటు
- అక్రమంగా సాగర్ కుడికాల్వకు నీటి విడుదల
- డ్యాం కంట్రోల్‌పై కేఆర్ఎంబీ తక్షణమే జోక్యం
- చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్



## కాంగ్రెస్ క్యాంపు రాజకీయాలు!

అభద్రతలో హస్తం పార్టీ

కర్ణాటకకు అభ్యర్థుల తరలింపు

ఏర్పాట్లు చేస్తున్న డీకే శివకుమార్



# ఎగ్జిట్‌పోల్స్‌లో ఊగిసలాట

గందరగోళానికి తెరలేపిన సర్వేల ఫలితాలు

కొన్ని బీఆర్ఎస్‌కు, మరికొన్ని కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు విడుదల

కాంగ్రెస్‌కు మ్యాజిక్ ఫిగర్‌పై సర్వేల ఊగిసలాట

2018 ఎన్నికల్లోనూ జనం నాడి పట్టని సర్వేలు

బీఆర్ఎస్ విజయాన్ని అంచనా వేయటంలో విఫలం

ఈసారీ అదే రకమైన ఫలితాలు వస్తాయంటున్న నిపుణులు

**హైదరాబాద్ నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అంచనా వేయడంలో సర్వే సంస్థలు ఊగిసలాటలో ఉన్నాయి. కొన్ని సర్వే సంస్థలు బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ వస్తుందని చెప్పగా, మరికొన్ని సంస్థలు స్వల్ప ఆధిక్యంతో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలిచ్చాయి. గురువారం రాత్రి సుమారు 18 సర్వే సంస్థలు ఎగ్జిట్‌పోల్స్‌ను వెల్లడించగా, ఇందులో 10 సంస్థలు బీఆర్ఎస్‌కు, 8 సంస్థలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు ఇచ్చాయి






## ఎన్నికల సిబ్బందికి శుక్రవారం

# స్పెషల్ లీవ్..

## సీఈఓ వికాస్ రాజ్




## ఎగ్జిట్ పోల్స్ చూసి

# కంగారు పడొద్దు..

## విజయం మనదే.. తేల్చి చెప్పిన కేటీఆర్



## గాలి కాలుష్యానికి ఏటా

# 20 లక్షల మంది బలి



# సాగర్‌పై రగడ

**నందికొండ, నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వరప్రదాయిని అయిన నాగార్జునసాగర్ డ్యామ్‌పై బుధవారం రాత్రి నుంచి ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. ఏపీ ఇరిగేషన్ అధికారులు సుమారు 500 మంది పోలీసులతో బుధవారం అర్ధరాత్రి ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న ఎంట్రెన్స్ నుంచి డ్యామ్‌పైకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆంధ్రా పోలీసులు డ్యామ్ సెక్యూరిటీ గేట్‌పైనుంచి దూకి, గేట్ మోటర్‌ను ధ్వంసం చేసి గేట్‌ను తెరుచుకొని లోపలికి చొరబడ్డారు. వారిని నియంత్రిస్తున్న ఎస్‌పీఎఫ్ సిబ్బందిపై దాడిచేశారు.

డ్యామ్ సీసీ కెమెరాలు, ఎస్‌పీఎఫ్ సిబ్బంది ఫోన్లను ధ్వంసం చేశారు. డ్యామ్ 13వ గేట్ వరకు డ్యామ్ తమదని, అక్కడ ముళ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డును మూసి వేశారు. దాంతో రాకపోకలు నిలిచిపోయాయి. డ్యామ్‌పై విధులు నిర్వహించే సిబ్బంది 13వ గేట్ దాటి అటువైపు ఉన్న తెలంగాణ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లలేకపోయారు. తెలంగాణ పోలీస్ అధికారులు వచ్చి పరిస్థితిని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యామ్ పైన ఇదే పరిస్థితి నెలకొన్నది. కాగా డ్యామ్ నిర్వహణ అంతా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది. ఆంధ్రా సర్కారుకు ఆ బాధ్యత లేదు. కృష్ణా రివర్ బోర్డు సూచించిన నీటి వాటాల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు డ్యామ్‌లోని నీటిని వినియోగించుకుంటాయి. ఈ నీటి వినియోగం విషయంలో పలుమార్లు ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయి.

కుడికాల్వకు అక్రమంగా నీటి విడుదల

డ్యామ్ 13వ గేట్ వరకు తమదని ఏపీ ఇరిగేషన్ అధికారులు అక్కడ ముళ్ల కంచె, బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డు మూసివేశారు. గురువారం మధ్యాహ్నం జల విద్యుత్తు కేంద్రం ద్వారా కుడి కాల్వకు నీటి విడుదలను చేసుకున్నారు. నీటి విడుదల, డ్యామ్‌పైన నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులను ఎన్నెస్పీ అధికారులు ఉన్నతాధికారులకు, కృష్ణా రివర్ బోర్డుకు ఫిర్యాదు చేశారు. ఉద్రిక్తతను తగ్గించడానికి తెలంగాణ అధికారులు డ్యామ్ వద్ద ప్రత్యేక బలగాలను మోహరించారు. ఏ క్షణంలోనైనా ఏపీ అధికారులు, పోలీసు బలగాలను తిప్పి పంపడానికి ప్రయత్నిస్తున్నారు.

## ఎన్నికల సిబ్బందికి శుక్రవారం

# స్పెషల్ లీవ్..

**హైదరాబాద్ నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి శుక్రవారం స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించారు. పోలింగ్ కోసం నవంబర్ 29, 30 తేదీల్లో వివిధ శాఖల ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం (డిసెంబర్ 1) ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని ఆ ఆదేశాల్లో తెలిపారు.

# కాంగ్రెస్ క్యాంపు రాజకీయాలు!

**హైదరాబాద్ నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

పోలింగ్ ముగిసిందో లేదో అప్పుడే కాంగ్రెస్ పార్టీ క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. అభ్యర్థులను కర్ణాటకకు తరలించాలని నిర్ణయించినట్టు తెలిసింది. తమ పార్టీ ఎమ్మెల్యేలపై ఉన్న అభద్రతను మరో సారి చాటుకొన్నది. గెలిచే కొద్ది మంది ఎమ్మెల్యేలు కూడా తమ పార్టీలో ఉంటారో? లేదో? అనే అనుమానంతో క్యాంపు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా సమాచారం. గురువారం రాత్రి ఎమ్మె ల్యే అభ్యర్థులకు ఫోన్ చేసి వెంటనే హైదరాబాద్ రావాలని సమాచారం అందించినట్టు తెలిసింది.

వీరందరు తాజ్‌కృష్ణా నుంచి బెంగళూరుకు తరలనున్నట్టు సమాచారం. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వీరికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది. అభ్యర్థుల కోసం గురువారం రాత్రి నుంచే వోల్వో బస్సులను సిద్ధం చేసినట్టు సమాచా రం. గురువారం రాత్రి, శుక్రవారం మరికొందరిని కర్ణాటకకు తరలించనున్నారని తెలిసిం ది. అభ్యర్థులు మాత్రం ఇంకా పోలింగ్ ముగియలేదని, పోలింగ్ కొనసాగుతుండగానే హైదరాబాద్‌కు రావాలని అడగడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం

## ఎగ్జిట్ పోల్స్ చూసి

# కంగారు పడొద్దు..

**హైదరాబాద్ నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూసి కంగారు పడాల్సిన పని లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

‘ ఈరకమైన ఎగ్జిట్ పోల్స్‌ను గతంలోనూ చూశాం. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని నిరూపించడం మాకు కొత్తేమీ కాదు. డిసెంబర్ 3న 70కి పైగా స్థానాలతో విజయం సాధిస్తాం. ఎగ్జిట్ పోల్స్‌ను చూసి కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని మీడియా సంస్థలు సర్వేలు చేయకుండా.. ఏదో 200 మందిని అడిగినట్టు చేసి.. దాన్ని గొప్పగా చేసి చూపిస్తారు. గతంలో 5 మీడియా సంస్థలు సర్వేలు చేస్తే.. అందులో ఒక్కటే నిజమైంది.’ అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

ప్రజలు ఇంకా లైన్‌లో ఉండి ఓట్లు వేస్తూనే ఉన్నారని.. అప్పుడే ఎగ్జిట్ పోల్స్ వెల్లడించడటమేంటని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. అస్సలు ఏ లాజిక్‌తో ఎగ్జిట్ పోల్స్ ఇస్తున్నారో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుందని అన్నారు. ఒకవేళ డిసెంబర్ 3న ఎగ్జిట్ పోల్స్ తప్పు అయితే.. తప్పు జరిగిందని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెబుతారా? అని ఎగ్జిట్ పోల్స్ ప్రచురించిన మీడియా సంస్థలను ప్రశ్నించారు.

ఎవ్వరూ కన్ఫ్యూజన్ కావద్దని.. వందకు 100 శాతం అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. గత 90 రోజులుగా కష్టపడ్డ మా కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గంట, గంటన్నర సేపు పోలింగ్ జరిగేది ఉందని.. 70కి పైగా స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ఇంకా పోలింగ్ శాతం తేలలేదని.. ఫైనల్ పోలింగ్ ఎంత జరిగిందనేది రేపు ఉదయం తేలుతుందని తెలిపారు. ఎంత పోలింగ్ అయ్యింది.. ఎక్కడ ఎంత అయ్యింది.. ఏ నియోజకవర్గంలో ఎంత అయ్యిందనేది అనాలసిస్ చేసుకోవచ్చని అన్నారు.

# ఎగ్జిట్ పోల్స్‌లో ఊగిసలాట

మెజార్టీ సర్వే సంస్థలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపడం గమనార్హం. సర్వే సంస్థలు బీఆర్ఎస్‌కు అత్యధికంగా 78 సీట్లు వస్తాయని వెల్లడించగా, కాంగ్రెస్‌కు 68 సీట్లు వస్తాయని పేర్కొన్నాయి. బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఇచ్చిన సర్వే సంస్థలు.. ఆ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ 60కి పైగానే సీట్లు వస్తాయని తెలిపాయి. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు ఇచ్చిన సర్వే సంస్థలు మాత్రం%ా% ఆ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌కు అటూ ఇటుగా సీట్లు ఇచ్చాయి. 2018 ఎన్నికల్లోనూ అనేక సర్వే సంస్థలు ఇలాంటి ఫలితాలనే ప్రకటించాయి. కానీ, ఆ సర్వేల ఊహకు కూడా అందనంతగా బీఆర్ఎస్ 88 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి బంపర్ మెజార్టీ సాధించింది.

గత ఎన్నికల్లోనూ గందరగోళమే

అసెంబ్లీ ఎన్నికలపై గురువారం సాయంత్రం విడుదలైన ఎగ్జిట్‌పోల్స్ ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉన్నాయి. ప్రజలను గందరగోళపర్చుటంతోపాటు ఆ సర్వేలు నిర్వహించిన సంస్థలు కూడా తీవ్ర గందరగోళంలో పడినట్టు ఆ లెక్కలను బట్టి అర్థమవుతున్నది. 2018 ఎన్నికల పోలింగ్ తర్వాత కూడా సరిగ్గా ఇలాంటి గందరగోళమే కనిపించింది. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాల పేరుతో పలు సర్వే సంస్థలు తీవ్ర గందరగోళానికి తెరలేపాయి. కొన్ని సంస్థలు అధికారం బీఆర్ఎస్‌దేనని, మరికొన్ని సంస్థలు కాంగ్రెస్‌దని, ఇంకా కొన్ని సంస్థలు హంగ్ అంటూ లెక్కలు చెప్పాయి. మెజార్టీ సంస్థలు వాస్తవ ఫలితాలను అంచనా వేయడంలో విఫలమయ్యాయి. ఏ సంస్థ అంచనా వేయని విధంగా ఫలితాలు వెల్లడయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ ఆ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించింది. ఏకంగా 88 స్థానాల్లో విజయకేతనం ఎగరేసింది. ఈ ఎన్నికల్లోనూ గతంలో మాదిరిగానే ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు మళ్లీ తలకిందులు కావడం ఖాయమనే అభిప్రాయాలు రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతున్నాయి.

బీఆర్ఎస్ మెజార్టీని అంచనా వేయని సర్వేలు

గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 88 స్థానాలు వస్తాయని రెండు మూడు సంస్థలు మినహా మిగతావేవీ అంచనా వేయలేకపోయాయి. గతంలో సర్వే సంస్థలు బీఆర్ఎస్‌కు అత్యధికంగా 70 స్థానాలు ఇవ్వగా కాంగ్రెస్‌కు 75 స్థానాలు ఇచ్చాయి. ఇప్పుడు కూడా బీఆర్ఎస్‌కు 72 సీట్లు ఇవ్వగా కాంగ్రెస్‌కు 68 సీట్లు ఇచ్చాయి. మరీ దారుణంగా ఫ్లాష్‌టీం సర్వే అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 25 నుంచి 45 స్థానాలు వస్తాయని చెప్పగా కాంగ్రెస్‌కు 55 నుంచి 75 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. వాస్తవ ఫలితాలు మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా బీఆర్ఎస్‌కు 88 సీట్లు రాగా కాంగ్రెస్ 21 స్థానాలకే పరిమితమైంది. దీంతో ఫ్లాష్‌టీం సర్వే పూర్తిగా తలకిందులైంది. ఇక జన్ కీ బాత్ సర్వే అంచనాలు కూడా తలకిందులయ్యాయి.

గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 50 నుంచి 65 సీట్లు, కాంగ్రెస్‌కు 38 నుంచి 52 సీట్లు వస్తాయని పేర్కొన్నది. కానీ ఆ సర్వే ఫలితాలు కూడా వాస్తవ ఫలితాల ముందు తేలిపోయాయి. న్యూస్‌ఎక్స్-నేత సర్వే సంస్థ గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 57 స్థానాలు ఇవ్వగా, కాంగ్రెస్‌కు 46 స్థానాలు ఇచ్చింది. సీ-ఓటర్ సర్వే బీఆర్ఎస్‌కు 48-60 సీట్లు ఇవ్వగా, కాంగ్రెస్ 47-59 సీట్లు గెలుస్తుందని తెలిపింది. కానీ ఈ సంస్థల సర్వేలేవీ నిజం కాలే దు. ఏ సర్వే సంస్థ కూడా ఫలితాలను సరిగ్గా అంచనా వేయలేకపోయింది. మరీ ముఖ్యం గా బీఆర్ఎస్ గెలిచే స్థానాలను అంచనా వేయడంలో మెజార్టీ సంస్థలు విఫలమయ్యాయి.

సర్వేలు మళ్లీ తలకిందులేనా?

ఈ ఎన్నికల్లో గతంలో మాదిరిగానే సర్వే సంస్థల ఎగ్జిట్‌పోల్ ఫలితాలు తలకిందులవడం ఖాయమనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతున్నది. గతంతో పోల్చితే ఈ ఎన్నికలు పూర్తి భిన్నంగా ఉన్నాయని, గత ఎన్నికల ఫలితాలనే అంచనా వేయలేని సంస్థలు ఈ ఎన్నికల ఫలితాలను సరిగ్గా అంచనా వేస్తాయనే నమ్మకం లేదంటున్నారు. మెజార్టీ సంస్థల సర్వే తీరుపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓ పద్ధతి, ఫార్ములా లేకుండా సర్వేలు చేస్తున్నాయని, ఇది హడావిడి చేయడానికే తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఓటర్ నాడిని సర్వే సంస్థలు పట్ట లేకపోతున్నాయని అంటున్నారు. ఓటర్లు తమ అభిప్రాయాలేవీ సర్వే సంస్థలకు వెల్లడించడం లేదని, అలాంటప్పుడు సరైన అంచనాలు రావడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈసారి కూడా గతంలో మాదిరిగానే ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు తలకిందులవుతాయని చెప్తున్నారు.

## గాలి కాలుష్యానికి ఏటా

# 20 లక్షల మంది బలి

న్యూఢిల్లీ: గాలి కాలుష్యం వల్ల ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఖనిజ ఇంధనాలకు బదులుగా పరిశుద్ధమైన, పునరుద్ధరణీయ ఇంధనాలను వాడితే ఈ ముప్పును తప్పించవచ్చునని తాజా అధ్యయనం వెల్లడించింది. మన దేశంలో గాలి కాలుష్యం వల్ల ఏటా 21.80 లక్షల మంది మరణిస్తున్నారని, ఈ విషయంలో చైనా తర్వాతి స్థానం మనదేనని తెలిపింది.

పరిశ్రమలు, విద్యుదుత్పత్తి, రవాణా రంగాల్లో శిలాజ ఇంధనాల వాడకం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా అదనంగా 51 లక్షల మంది మరణిస్తున్నట్లు తెలిపింది. 2019లో ప్రపంచవ్యాప్తంగా గాలి కాలుష్యం వల్ల 83 లక్షల మంది మరణించినట్లు అంచనా. మృతుల్లో 30 శాతం మంది గుండె సంబంధిత వ్యాధులతో, 16 శాతం మంది గుండె పోటుతో, 16 శాతం మంది కాలేయ వ్యాధులతో, 6 శాతం మంది మధుమేహంతో మరణించినట్లు పరిశోధకులు తెలిపారు.

## చింతమడకలో ఓటేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు

**హైదరాబాద్ నవంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటు వేశారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో సతీమణి శోభతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామంలోని 13వ పోలింగ్ కేంద్రంలో సీఎం దంపతులు ఓటు వేశారు. సీఎంకు చింతమడక గ్రామం ఒక సెంటిమెంట్. సీఎం దంపతులు చింతమడకకు వెళ్తుండటంతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఓట్ల లిస్టులో కేసీఆర్ సీరియల్ నెంబర్ 158గా ఉంది. ఓటరు కార్డు సంఖ్య SAG 0399691గా ఉంది. సీఎం సతీమణి శోభమ్మ సీరియల్ నంబర్ 159, ఓటరు కార్డు నంబర్ SAG 0761676గా ఉంది.

# ఈఎంఆర్ఐకు ఏషియన్

## కొవిడ్ వారియర్ అవార్డు




**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్‌కు చెందిన ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్(జీవీకే)కు ఏషియన్ కొ విడ్ వారియర్ అవార్డు దక్కింది. కొవిడ్ సమయంలో 108 సిబ్బంది అందించిన అత్యవసర సేవలకు ఈ అవార్డు వచ్చిం ది. గురువారం జపాన్‌లోని టోక్యోలో జరిగిన 6వ ఈఎమ్ఎస్ (అత్యవసర వైద్య సేవలు) అవార్డుల ప్రదానోత్సవంలో ఈ అవార్డును అందజేశారు.కొవిడ్ అత్యవసర వేళలో రాష్ట్రవ్యాప్తంగా 25.3 లక్షల మందికి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సహాయంతో వైద్యసేవలు అందించినట్టు నిర్వాహకులు తెలిపారు.

# సాగర్ కంట్రోల్‌ను తెలంగాణకు అప్పగించండి


## కేఆర్ఎంబీ వెంటనే జోక్యం చేసుకోవాలి
## రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ నాగార్జునసాగర్ డ్యామ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యత్నించడాన్ని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఏపీది దుస్సాహసమైన చర్య అని మండిపడింది. గతంలోనూ ఇదే రీతిలో వ్యవహరించిందని ధ్వజమెత్తింది. అర్ధరాత్రి 100 మంది సాయుధ పోలీసులను దింపి డ్యామ్‌పై ముళ్ల కంచె ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. డ్యామ్ కంట్రోల్‌ను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేఆర్ఎంబీ చైర్మన్, మెంబర్ సెక్రటరీకి ఫిర్యాదు చేసింది.

2014 నుంచి శ్రీశైలం డ్యాం ఏపీ ప్రభుత్వం ఆధీనంలో, నాగార్జునసాగర్ తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయని గుర్తుచేసింది. రెండు జలాశయాల్లో నీటి పంపిణీని కేఆర్ఎంబీ పర్యవేక్షిస్తున్నదని, రెండు జలాశయాల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అప్పగించేందుకు ఇప్పటికే ఇరు రాష్ట్రాలు సూత్రప్రాయంగా అంగీకరించాయని గుర్తుచేసింది. ఇందుకు ఆపరేషన్ ప్రొటోకాల్ రూపొందించే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని, అప్పటివరకు ప్రాజెక్టుల నిర్వహణపై యథాతథస్థితిని కొనసాగించాల్సి ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం గతంలో కూడా నాగార్జునసాగర్ డ్యామ్‌ను సైతం ఆక్రమించడానికి యత్నించిందని గుర్తుచేసింది.

తాజాగా తెలంగాణ ఎన్నికల్లో నిమగ్నమై ఉండగా, ఇదే అదునుగా బుధవారం అర్ధరాత్రి 100 మంది సాయుధ పోలీసులను దింపి డ్యామ్‌ను అక్రమించేందుకు యత్నించిందని, 13వ గేట్ వద్ద ముళ్ల కంచెను ఏర్పాటు చేసిందని, అక్కడ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసిందని తెలిపింది. ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నది. కుడి కాలువ ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నదని మండిపడింది. దీనిపై కేఆర్ఎంబీ వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. దౌర్జన్యపూరితంగా ఏపీ చేపట్టిన నీటి తరలింపును ఆపాలని, డ్యామ్ ఆక్రమణను తొలగించి పూర్వపుస్థితిని పునరుద్ధరించి మొత్తం డ్యామ్ కంట్రోల్‌ను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని విజ్ఞప్తి చేసింది. డ్యాంను కంట్రోల్‌లోకి తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు సహకరించడానికి ఈఎన్సీ హరిరాం, చీఫ్ ఇంజినీర్ ధర్మతోపాటు పలువురు సీనియర్ ఇంజినీర్లను డ్యామ్ వద్దకు పంపించింది.



# ‘లా’ కోర్సులకు డిమాండ్

**లాసెట్‌లో 85 శాతం సీట్లు భర్తీ**

**మొదటి విడత సీట్ల కేటాయింపు**

**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**

‘లా’ కోర్సులకు ఇప్పుడు డిమాండ్ పెరిగింది. ఈ కోర్సుల్లో మొదటి విడత కౌన్సెలింగ్‌లోనే సీట్లు నిండిపోయాయి. ఈ ఏడాది లాసెట్ మొదటి విడత కౌన్సెలింగ్‌లోనే 85 శాతానికిపైగా సీట్లు భర్తీ అయ్యాయి ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం వంటి న్యాయవాద కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్ వెబ్ కౌన్సెలింగ్ మొదటి విడత సీట్లను గురువారం కేటాయించారు. ఈ కౌన్సెలింగ్‌లో మొత్తంగా 6,894 సీట్లుండగా, 12,835 అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. వీరిలో 5,912 అభ్యర్థులు సీట్లను దక్కించుకున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 6లోగా ఫీజు చెల్లించి, జాయినింగ్ రిపోర్ట్ చేయాలని అధికారులు సూచించారు. లా కోర్సుల తరగతులు డిసెంబర్ 4 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.



# రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లు పెరిగినా... తగ్గిన ఓటింగ్ శాతం





**జ్యోతి నగర్ నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 2 లక్షల 9 వేల 794 మంది ఓటర్లకు గాను 66.97% పోలింగ్ నమోదయింది. గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు నమోదైన ఓటింగ్ శాతం గత ఎన్నికలతో పోలిస్తే ఐదు శాతం తగ్గింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 71 శాతం పోలింగ్ నమోదయింది 2018లో ఓటర్ల సంఖ్య 1 లక్ష59 వేల953 కాగా ఒక్క లక్ష 35 వేల 678 మంది ఓట్లు వేశారు. ఈసారి గత ఎన్నికలతో పోలిస్తే దాదాపు49,000 మంది కొత్త ఓటర్లు పెరిగారు. అయితే 67% పోలింగ్ కావడంతో సుమారు ఒక లక్ష 40,000 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికలతో పోలిస్తే కేవలం 5000 పైచిలుకు ఓట్లు మాత్రమే పోలైనట్టుగా తెలుస్తోంది. ఓటింగ్ శాతం తగ్గడం గెలుపు ఓటములపై ఏమాత్రం ప్రభావం చూపిస్తుందో నని రాజకీయ పార్టీలు వారికి తగిన అంచనాలతో మునిగిపోయారు. యువతరం కొత్తగా 5000 మంది ఈసారి నమోదయ్యారు. ఇదిలా ఉండగా 2009లో మొత్తం 2 లక్షల నాలుగు వేల 961 ఓట్ల గాను 1,19,050 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 58 శాతం మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారు. 2014లో జరిగిన ఎన్నికల్లో మూడు శాతం అదనంగా ఓట్లు పోలయ్యాయి. 2009 కన్నా 18000 ఓట్లు పెరిగి 61 శాతం పోలింగ్ జరగగా 2,22,478 ఓట్లకు గాను 1,37,638 ఓట్లు పోలయ్యాయి. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో 2009లో సత్యనారాయణ 27% 32,479 ఓట్లు సాధించగా కౌశిక్ హరి 25% 30259 ఓట్లు సాధించి కేవలం 2220 ఓట్లతో ఓడిపోయారు. 2014లో జరిగిన ఎన్నికల్లో సైతం ఇదే రిపీట్ అయింది. 2014 లోను సోమారపు సత్యనారాయణ కేవలం 26% 35,789 ఓట్లు సాధించి పోరుకంటి చందర్ పై 2295 ఓట్లతో గెలుపొందారు ఆ ఎన్నికల్లో చందర్ 24 శాతం ఓట్లు సాధించారు. ఆ రెండు ఎన్నికల్లో కేవలం రెండు శాతం ఓట్లతోనే విజయం సాధించిన సోమవారం సత్యనారాయణ 2018 లో జరిగిన ఎన్నికల్లో 20 శాతం తక్కువ ఓట్లతో ఓడిపోయారు కోరు కంటి చందర్ 45% తో 61 వేల 400 ఓట్లు సాధించగా సోమారపు సత్యనారాయణ 25 శాతం తో 34 981 కోట్లు సాధించారు సుమారు 26వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గురువారం జరిగిన ఎన్నికల్లో ఎవరికి ఎంత శాతం ఓట్లు పడ్డాయో మూడో తేదీ ఎన్నికల ఫలితాల లెక్కింపులో తేలేవరకు ఊహాగానాలు సాగుతూనే ఉంటాయి. ఓటింగ్ శాతం తగ్గడాన్ని విశ్లేషకులు రకరకాలుగా ఊహిస్తూ ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కొందరు, అనుకూల ఓటు అని కొందరు, ఎన్నికలపై అనాసక్తి ఉందని మరికొందరు భావిస్తున్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి ఇండిపెండెంట్ సోమరపు సత్యనారాయణ ఈసారి ఎంతెంత శాతం ఓట్లు తెచ్చుకుంటారో మరో రెండు రోజుల వరకు ఆగాల్సి ఉంది.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే .. ఎంపీ నామ నాగేశ్వరరావు

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఓటింగ్ సరళిని పరిశీలించిన నామ**

**ఓటు అనే వజ్రాయుధాన్ని సరైన విధంగా వినియోగించారు..**

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**








**ఖమ్మం /తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మంపార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఎన్నికలు సందర్భంగా ఖమ్మం, వైరా నియోజక వర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఖమ్మం ఎన్ ఎస్ టీ రోడ్డులోని కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజ్ పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన ఎంపీ నామ తర్వాత ఖమ్మంతో పాటు వైరాలోని ఆదర్శ పోలింగ్ కేంద్రం, జూనియర్ కళాశాల, బాలికల పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు, బ్రాహ్మణపల్లి, కొణిజర్ల, తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు, మద్దులపల్లి, జలగం నగర్, కూసుమంచి మండల కేంద్రం, జీళ్ళచెర్వు, పాలేరు, నాయకన్ గూడెం తదితర పోలింగ్ కేంద్రాలను ఎంపీ నామ సందర్శించి పోలింగ్ తీరును, అక్కడి వోటింగ్ సరళిని పరిశీలించి, ఓటర్లతో మాట్లాడారు. నూతనంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతీ, యువకులను కలిసి మాట్లాడి, వారిని అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధమని, విలువైన తమ ఓటును ప్రతి ఒక్కరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సరైన వారికి ఓటు వేసి, తమ భవితవ్యాన్ని నిర్ణయించు కోవాలని కోరడంతో పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొ న్నారని నామ నాగేశ్వ రరావు పేర్కొన్నారు. సాయంత్రం 3 గంటలకు జిల్లా వ్యాప్తంగా 63.62 శాతం పోలింగ్ నమో దైందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కు పెద్ద ఎత్తున వోటింగ్ జరిగిందని, అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ ను బలపర్చారని చెప్పారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని నామ పేర్కొన్నారు.జిల్లాలో అన్ని సీట్లు కైవశం చేసుకోబోతున్నామని నామ స్పష్టం చేశారు.

# కోరం కనకయ్య గెలుపు ఖాయమైంది

**పొంగులేటి ప్రధాన అనుచరుడు**

**డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 30( అక్షరంన్యూస్)**



పొంగులేటి శీనన్న అండతో ఇల్లందు
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయకేతనం ఎగురవేయనున్నారని, దాదాపు 20 వేల మెజారిటీతో గెలుపు ఖాయమైందని పొంగిరేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విక్టరీ సింబల్ చూపిస్తూ అన్నారు.పండితాపురం గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఓటు హక్కును వినియోగించుకుని తన అనుసురులతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈరోజు అక్రమాలకు, భూ కబ్జాలకు అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని, వాస్తవానికి ఇప్పుడు జరిగిన ఎన్నికలు అధికార అహం కారానికి, ప్రజలకు మధ్య జరిగిన యుద్ధమని, ఈ ధర్మ యుద్ధంలో చివరకు ప్రజలతో పై చేయి అయిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మి ఓటు వేశారని, కోరం కనకయ్య గెలుపు ఖాయం కావటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల నాగేశ్వరరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు,, దేరంగుల తిరపయ్య, తురక బిక్షం బండి ఉపేందర్, చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు వినియోగించుకున్న..జిల్లా కలెక్టర్ గౌతమ్ దంపతులు



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా జిల్లా అటవీ అధికారి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రం నెం. 195 లో ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి గౌతమ్ దంపతులు

## ఓటు హక్కు వినియోగించుకున్న కావ్య హాస్పిటల్ డాక్టర్ కావ్య, సిబ్బంది.



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
ఓటు హక్కు వినుయోగించుకున్నాకావ్య హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి.

## మొదటి ఓటు సిపిఐ(ఎం)కు వేసిన కవల సోదరులు



**ఖమ్మం/వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
ఓటు హక్కు వినియోగం గురించి యువతలో అవగాహన పెరుగుతుంది. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలోని పలువురు నూతన ఓటర్లు ఉత్సాహంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైరా పట్టణానికి చెందిన కవల సోదరులు జి.వి.రోహన్, జి.వి.రోషన్ తమ మొదటి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ మొదటి ఓటును ఈవీఎంలో మొదటి నెంబర్ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు వేశామని తెలపడం విశేషం.

## ఓటు పై ఆసక్తి చూపిన కొత్త ఓటర్లు.

శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 30(అక్షరం న్యూస్) తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ,యువకులు గురువారం ఓటును హక్కును వినియోగించుకున్నారు.18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఎన్నికల సంఘం ఓటు హక్కు కల్పించింది.మండలంలోని కేశవపట్నం,కాచపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థినిలు కొత్తపెల్లి లతాశ్రీ,దీప్తి, మాతంగి అక్షిత తొలిసారి ఓటు వేసిన సంతోషాన్ని అక్షరంతో పంచుకున్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే చల్లా దంపతులు.




**పరకాల/ హనుమకొండ/ నవంబర్ 30, అక్షరం న్యూస్.**
పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మరెడ్డి గురువారం ఉదయం వరంగల్లోని ప్రముఖ భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం పరకాల నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీలో 42వ బూతులో ఓటు హక్కు వినియోగించుకున్న పరకాల బి.ఆర్.ఎస్.అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు.



# 70 సీట్లు మావే హ్యాట్రిక్ కొడుతున్నం

**బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహం కోల్పోవద్దు**
**పోలింగ్ జరుగుతుంటే ఎగ్జిట్‌పోల్స్ ఎలా ఇస్తారు?**
**200 మందితో మాట్లాడి రిజల్ట్ ఎలా చెప్తారు?**
**2018 ఎగ్జిట్‌పోల్స్‌లో ఒక్కటే కరెక్ట్.. అన్నీ తప్పే**
**అంచనాలు తప్పయితే 3న క్షమాపణ చెప్తారా?**
**సోషల్‌మీడియాలో శ్రుతిమించిన ఫేక్ ప్రచారం**
**మీడియా సమావేశంలో మంత్రి కేటీఆర్**





**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో 70కి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించబోతున్నదని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు చూసి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడొద్దని, అవన్నీ కల్పితాలేనని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూ లైన్‌లోనే నిలబడి ఉన్నారని, పోలింగ్ పూర్తి కాకుండానే ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. 2018లోనూ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు ఇచ్చారని, 5 ఎగ్జిట్‌పోల్స్‌లో ఒక్కటి మాత్రమే కరెక్ట్ అని, మిగిలిన నాలుగు తప్పేనని చెప్పారు. 2018లో బీఆర్ఎస్‌కు 48 సీట్లు వస్తాయని ఒక ఎగ్జిట్‌పోల్ చెప్తే, 50 సీట్లు గెలుస్తారని మరొకరు, 52 వస్తాయని ఇంకొకరు, 66 సీట్లు వస్తాయని వేరొకరు చెప్పారని, అవన్నీ తప్పయ్యాయని గుర్తు చేశారు. అప్పట్లో ఎగ్జిట్‌పోల్స్ తప్పని నిరూపిస్తూ బీఆర్ఎస్‌కు 88 సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ 69–72 స్థానాల్లో విజయం సాధిస్తుందని తనకు కూడా ఒకరు ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు పంపారని, తాను దాన్ని కూడా అంగీకరించనని చెప్పారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తికాకుండానే ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలకు అనుమతి ఎలా ఇస్తారని ఎన్నికల సంఘం సీఈవోను అడిగామని, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని చెప్పారని, కానీ.. అది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఈ ఎగ్జిట్‌పోల్స్ ఓటర్లను ప్రభావితం చేసినట్టు కాదా? ఓటింగ్ ప్రక్రియ ముగిసేదాకా ఎగ్జిట్‌పోల్స్‌ను ఆపాలి కదా? అని ప్రశ్నించారు.


ఎగ్జిట్‌పోల్స్ తప్పయితే డిసెంబర్ 3న క్షమాపణ చెప్తారా?
ఈ రకమైన ఎగ్జిట్ పోల్స్‌ను గతంలోనూ చూశామని, ఎగ్జిట్‌పోల్స్ తప్పని నిరూపించడం తమకు కొత్తేమీ కాదని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, తెలంగాణ సమాజానికి ప్రామిస్ చేస్తున్నానని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని తెలిపారు. తాము 88 సీట్లు వస్తాయని ఆశించామని, కానీ కొన్నిచోట్ల చిన్న చిన్న ఆటంకాలు రావడంతో కొన్ని సీట్లు తగ్గుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. ఆ సీట్లు ఎందుకు తగ్గుతాయని అనుకుంటున్నామో డిసెంబర్ 3న చెప్తామని అన్నారు. 'ఎగ్జిట్‌పోల్స్‌ను చూసి కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని మీడియా సంస్థలు సర్వేలు చేయకుండా.. ఏదో 200 మందిని అడిగినట్టు చేసి.. దాన్నేదో రాకెట్‌సైన్స్ మాదిరిగా గొప్పగా చేసి చూపిస్తారు. గతంలో ఇవే 5 జాతీయ మీడియా సంస్థలు సర్వేలు చేస్తే.. అందులో ఒకటే నిజమైంది. ఎగ్జిట్‌పోల్స్ పేరుతో న్యూసెన్స్, నాన్సెన్స్ క్రియేట్ చేసేవాళ్లకు చెబుతున్నాను. డిసెంబర్ 3న ఫలితాలు చూడండి. మీ ఫలితాలు తప్పని మీకే తెలుస్తుంది. మీ ఎగ్జిట్‌పోల్స్ తప్పయితే డిసెంబర్ 3న తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్తారా?'అని ప్రశ్నించారు. ఒకపక్క ఓటింగ్ జరుగుతుంటే.. ఎగ్జిట్‌పోల్స్ ఇవ్వడమంటే అంతకంటే మూర?త్వం మరొకటి లేదని పేర్కొన్నారు. ఎగ్జిట్‌పోల్స్ చెప్పేటప్పుడు సంచలనాలే కాదని, సంస్థల క్రెడిబిలిటీ గురించి కూడా ఆలోచించాలని హితవు పలికారు.

సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం సరికాదు
ఎన్నికలు అనగానే సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈసారి అది మరింత శ్రుతి మించిందని కేటీఆర్ మండిపడ్డారు. అనని మాటలను అన్నట్టు క్రియేట్ చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు చూపిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. ఎగ్జిట్‌పోల్స్‌పైనా సోషల్ మీడియాలో ఇలాంటి తప్పుడు ప్రచారమే జరుగుతున్నదని చెప్పారు. ఎన్నికల సంఘం ఇలాంటి వాటిని ఉపేక్షించకూడదని కోరారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. రూరల్ ఏరియాతో పోలిస్తే అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్నదని తెలిపారు. ఇది ఒక్క హైదరాబాద్‌కే పరిమితం కాదని, దేశంలోని ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరుతోపాటు మిగిలిన నగరాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నదని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్ వందశాతం తప్పని తానేమీ అనడం లేదని, కానీ.. 80 శాతం తప్పేనని అభిప్రాయపడ్డారు. ఓటింగ్‌శాతం తగ్గితే రూలింగ్ పార్టీకి లాభం, పెరిగితే రూలింగ్ పార్టీకి నష్టమనే అభిప్రాయంతో తాను ఏకీభవించనని చెప్పారు. ఓటింగ్ శాతం పెరిగినా, తగ్గినా ఫలితాలు తమకే అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పోలింగ్ శాతం పూర్తిగా వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. ఎవరూ గందరగోళానికి గురికావద్దని, ఎగ్జిట్‌పోల్స్ చూసి కంగారు పడొద్దని, వందకు వందశాతం రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. బీఆర్ఎస్ విజయం కోసం కృషిచేసిన కార్యకర్తలు, నాయకులు, ఓటింగ్ ప్రశాంతంగా జరగడానికి నిబద్ధతతో పనిచేసిన పోలీసులు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ఫేక్ చిల్లరగాళ్ల వీడియో ప్రచారం: కేటీఆర్
హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఓటమి ఖాయం కావడంతో కాంగ్రెస్ పార్టీ చిల్లరగాళ్లు పోలింగ్‌నాడు మరో ఫేక్ వీడియో ప్రచారం మొదలుపెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు.'ఒరేయ్.. చిన్న పిల్లాడు కూడా ఆ వీడియోను చూసిన వెంటనే ఫేక్ అని చెప్పేస్తాడు. డిసెంబర్ మూడోతేదీ వరకు ఆగాల్సిన పనిలేదు. వందేళ్లకు పైబడి చరిత్ర ఉన్న మీ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ అఫీషియల్ అకౌంట్‌పై ఈ చిల్లర డీప్ ఫేక్ వీడియో వేసినప్పుడే మీ ఓటమి ఖాయమైంది.' అని ఎక్స్ వేదికగా ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎంత దౌర్భాగ్యపు పార్టీనో తెలంగాణ ప్రజలకు అర్థమైందని, చైతన్యవంతులైన ఓటర్లు ఓటుతోనే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంత గింజుకున్నా కేసీఆర్ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తంచేశారు.

## ప్రగతి కొనసాగించాలి

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



మారేడ్‌పల్లి, నవంబర్ 30: రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగాయని, పోలీస్ యంత్రాంగం కూడా గట్టి బందోబస్తును ఏర్పాటు చేసిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మారేడ్‌పల్లి లోని కస్తూర్బా గాంధీ కళాశాలలో ఓటు వేసిన అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విలేకర్లతో మాట్లాడారు. హైదరాబాద్ మినీ ఇండియా అని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రగతి భవిష్యత్‌లో మరింత ముందుకు సాగుతుందన్నారు. 9 సంవత్సరాల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి మన కండ్ల ముందే కనిపిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అందరికీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పించిందన్నారు.

ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను తెలంగాణ సమాజం హక్కున చేర్చుకుందని, ప్రజలందరూ ఈ రోజు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఎల్లప్పుడూ కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ప్రతి ఒక్కరికీ ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి సూచించారు. హైదరాబాద్‌లో ఓటు వేయడానికి ప్రజలందరూ ఈ సారి పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చారని వెల్లడించారు.

## గజ్వేల్‌లో కేసీఆర్ మెజార్టీ ఎంత?

**నియోజకవర్గవ్యాప్తంగా ఇదే చర్చ**
**సీఎం కేసీఆర్‌కు మళ్లీ బంపర్ మెజారీ**
**పదేండ్ల అభివృద్ధికే ఓటేసిన ప్రజలు**



**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**
'తిండి పెట్టినోన్ని ఎట్ల మర్చిపోత. నా బిడ్డకు కల్యాణలక్ష్మి కింద లక్ష ఇచ్చిండు. నా మూడు ఎకరాల భూమికి పైసలు పడుతున్నయి. అప్పట్ల ఏమున్నది, నీళ్లు లెవ్వు, కరెంటు లేదు. అద్దెకరం పొలం తడిశేది. ఇప్పుడు నీళ్లు ఇచ్చిండు, కరెంటు ఇచ్చిండు. పుర్సత్ గ పగటి పూట బాయి కాడికి పోయి పొలానికి నీళ్లు పెట్టుకొని వస్తున్న. గింతగనం చేశినోన్ని ఎట్ల మర్శిపోతం'. ఇదీ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల వద్ద మక కంకులు కాల్చుతున్న ఒక రైతు అభిప్రాయం. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితి. పదేండ్లలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి ప్రజలు మరోసారి తమ అభిమానాన్ని ఓట్ల రూపంలో చాటుకున్నట్టు స్పష్టమవుతున్నది.

నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది మండలాలు ఉండగా.. ఏడు మండలాల్లో కారు గుర్తు హవా కనిపించింది. కాంగ్రెస్ మొదటి నుంచి చేతులెత్తేసి నామమాత్రంగా మిగిలిపోగా.. బీజేపీ కేవలం ఒక వర్గం ఓట్లనే నమ్ముకున్నది. దీంతో వర్గాలతో సంబంధం లేకుండా ప్రజలంతా అభివృద్ధి వైపే చూస్తున్నట్టు స్పష్టం అవుతున్నది. 'పదేండ్ల కిందట గజ్వేల్‌లో ఏముందన్నా. రోడ్లు సకగున్నయా, కనీసం మోరీలు సకగున్నయా? ఉపాధి కావాలంటే హైదరాబాద్ పోయి బతికిన రోజులే కదా. ఇప్పుడు చూడు గజ్వేల్ మొత్తం మారిపోయింది. ఎడ్యుకేషనల్ హబ్‌గా తయారైంది. మేం కలలో కూడా ఊహించని స్థాయిలో రోడ్లు, బిల్డింగులు వచ్చాయి. పదేండ్లలోనే పట్టణం రెండింతలైంది. మాలాంటి యువకులకు ఇకడే ఉపాధి దొరుకుతున్నది' అని గజ్వేల్ పట్టణంలో బుక్ డిపో నడుస్తున్న ఒక యువకుడు తెలిపారు. ఇంత చేసిన కేసీఆర్‌కు తప్ప మరి ఎవరికి ఓటేస్తమని ప్రశ్నించాడు.

గెలుపు ఖాయం.. మెజార్టీపై ఆసక్తి
మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్, బీజేపీ పోటాపోటీ ఓట్లు సాధించినట్టు కనిపించినా.. గ్రామాల్లో మాత్రం బీఆర్ఎస్ హవా స్పష్టంగా కొనసాగింది. కాంగ్రెస్‌కు అనేక గ్రామాల్లో పోలింగ్ ఏజెంట్లు కూడా లేని పరిస్థితి. కొన్ని మండలాల్లో బీజేపీకి కూడా ఇదే పరిస్థితి. పోలింగ్ ఏజెంట్లు లేక, ఓటర్లను పోలింగ్ స్టేషన్ వరకు తీసుకొచ్చే నాయకులు లేక రెండు పార్టీలు వెనుకబడ్డాయి. ఈ నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ విజయం మీద ఎవరికి ఎలాంటి అనుమానాలు కనిపించలేదు. మెజార్టీ ఎంత అని చర్చ మాత్రమే జరిగింది.

చీలిన కొన్ని ఓట్లు
గజ్వేల్ నియోజకవర్గం బరిలో ఎకువ మంది అభ్యర్థులు ఉండటంతో మూడు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. దీంతో నిరక్షరాస్యులు, వృద్ధులు కాస్త అయోమయానికి గురయ్యారు. ప్రధాన పార్టీల నేతలంతా తమ అభ్యర్థి, గుర్తు ఎన్నో నంబర్ బటన్ నొక్కాలో ఓటర్లకు డమ్మీ ఈవీఎంలను చూపించి వివరించారు. కానీ, మూడు ఈవీఎంలు ఉంటాయని, అందులో తమ అభ్యర్థి ఎకడ ఉంటాడో స్పష్టంగా చెప్పడంలో కాస్త విఫలం కావడంతో కొన్ని ఓట్లు చీలిపోయినట్టు తెలుస్తున్నది.

# 70.61 శాతం పోలింగ్

**రాష్ట్రంలో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు**
**సాయంత్రం 5 దాటినా బారులు**
**పోలింగ్ సరళిని పరిశీలించిన సీఈవో**
**చింతమడకలో ఓటేసిన సీఎం కేసీఆర్**
**కోడ్ ఉల్లంఘించిన రేవంత్‌రెడ్డి**
**తుది వివరాలు నేడు వెల్లడించనున్న ఈసీ**



**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రమంతటా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో కడపటి సమాచారం అందే సమయానికి 70.61 శాతం పోలింగ్ జరిగినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. తుది పోలింగ్ శాతం వివరాలను శుక్రవారం మధ్యాహ్నం ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడనున్నాయి. ఓట్లు వేసేందుకు ప్రజలు ఉదయం ఏడు గంటలకే పోలింగ్‌కేంద్రాల వద్ద బారులుతీరారు.

కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 5 గంటల తరువా త కూడా ప్రజలు క్యూలైన్లలో కనిపించారు. వారందరికి ఓటు హక్కు కల్పించారు. మావోయిస్టుల ప్రభావం ఉన్న 16 నియోజకవర్గాల పరిధిలో పోలింగ్‌ను సాయంత్రం నాలుగు గంటలకే ముగించారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజక వర్గంలో అత్యధికంగా 91.51 పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత పాలేరులో 90.28 శాతం, ఆలేరులో 90.16 శాతం పోలింగ్‌తో మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఎప్పటిలాగే హైదరాబాద్ ఓటర్లు పోలింగ్‌పై నిరాసక్తత ప్రదర్శించారు. హైదరాబాద్‌లోని యాకత్‌పురాలో అత్యల్పంగా 39.69 శాతం నమోదైంది. దివ్యాంగులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డుకు ఆవల ఉన్న దాదాపు అన్ని నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. నగరాలు, పట్టణ ప్రాంతాలైన హైదరాబాద్ సహా ఖమ్మం, వరంగల్, హన్మకొండ, కరీంనగర్‌లో మాత్రం పోలింగ్ తక్కువగా నమోదు అయింది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ఓట్లు గల్లంతయ్యాయన్న ఆందోళనలు, ఫిర్యాదులు పెద్దగా లేకపోవడం విశేషం. హైదరాబాద్ జిల్లాలో మరీ ముఖ్యంగా పాతబస్తీలో అతి తక్కువగా పోలింగ్ నమోదైంది. పోలింగ్ సరళిని పరిశీలిస్తే గత ఎన్నికల కంటే ఈసారి ఎక్కువ శాతం ఓట్లు పోలైనట్టు తెలుస్తున్నది. తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు గ్రామీణవాసులు బుధవారం నాడే హైదరాబాద్ నుంచి తమ గ్రామాలకు తరలి వెళ్లడం ప్రారంభించారు. జాతీయ రహదారులు కార్లు, ఇతర ప్రైవేటు వాహనాలతో కిక్కిరిసిపోయాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద ట్రాఫిక్ జాం ఏర్పడింది.

పార్టీల ఏజెంట్లకు మాక్ పోలింగ్ నిర్వహణ
పోలింగ్ సామగ్రితో సిబ్బంది బుధవారం సాయంత్రమే తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ అనంతరం పోలింగ్‌ను ప్రారంభించారు. పలు ప్రాంతాల్లో ఈవీఎంలు మొరాయించినట్టు వార్తలు వచ్చాయి. వాటిని వెంటనే మార్చటం లేదా మరమ్మతు చేశారు. ఈవీఎంలు, ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యం, జాప్యం, ఓటర్ల ఓపికకు పరీక్ష పెట్టాయి. దీంతో అనేక మంది ఓటర్లు ఎన్నికల అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీఈవో పర్యవేక్షణ%
బీఆర్‌కేఆర్ భవన్ నుంచి ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్, అదనపు సీఈవో సర్ఫరాజ్ అహ్మద్‌లు నిత్యం వెబ్‌క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, ఈవీఎంల సమస్యలను పరిశీలిస్తూ.. వాటికి ఎప్పటికప్పుడు పరిష్కారం చూపారు. 27 వేల పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో పోలింగ్ సరళిని నగర మున్సిపల్ కమిషనర్ రొనాల్డ్ రోస్ ద్వారా తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో రేవంత్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నివేదిక కోరినట్టు తెలిసింది.

రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
పలు నియోజకవర్గాల్లో పోలింగ్ గురువారం రాత్రి వరకు కొనసాగింది. ఓటు వేయడానికి సాయంత్రం 5 గంటల వరకు క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటు వేయడానికి అవకాశం కల్పించారు. సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని రావడం, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల నుంచి ఓటర్లు తరలిరావడంతో.. వీరంతా పోలింగ్ కేంద్రాలకు ఆలస్యంగా చేరుకున్నారు. దీంతో సత్తుపల్లి సహా పలు నియోజకవర్గాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ జరిగింది. 2018 ఎన్నికల్లో 73.37 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి రాత్రి వరకు పోలింగ్ జరిగినందున ఓటింగ్ శాతం మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

రేవంత్‌పై బీఆర్ఎస్ ఫిర్యాదు
పోలింగ్ జరిగే రోజున రాజకీయాలు మాట్లాడవద్దనే నిబంధన ఉన్నా.. కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి మీడియాతో రాజకీయాలు మాట్లాడటంపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై క్షేత్రస్థాయి ఎన్నికల అధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుంటున్నారు. కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి తమ్ముడు తిరుమల్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారని, దానిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.



## సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రశాంతం

**మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నాలుగింటికే ముగిసిన పోలింగ్**
**రాష్ట్రంలోని 13 నియోజకవర్గాలు సమస్యాత్మకమైనవిగా గుర్తింపు**



**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు అక్కడ సాయంత్రం నాలుగు గంటల వరకే పోలింగ్‌ను అనుమతించారు. రాష్ట్రంలోని 13 సమస్యాత్మకమైన నియోజకవర్గాల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఓటిం గ్ ప్రక్రియ పూర్తయింది. దాంలో భద్రతా సిబ్బంది, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, సిర్పూర్, ఆసిఫాబాద్, మం థని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మధ్యాహ్నం 3 గంటల వరకు 58.38 శాతం పోలింగ్ నమోదయింది. అదే సమయానికి కొత్తగూడెం నియోజకవర్గంలో 49.7, భద్రాచలం నియోజకవర్గంలో 63శాతం, పినపాక నియోజకవర్గంలో63 శాతం, ఇల్లెందు నియోజకవర్గంలో 56.9 శాతం, అశ్వారావుపేట నియోజకవర్గంలో 63.75 శాతం పోలింగ్ నమోదైంది. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో 65 శాతం, చెన్నూరులో 60.7 శాతం.. మంచిర్యాలలో 54.36 శాతం పోలింగ్ రికార్డయింది.

# ఈవీఎంలలో భవితవ్యం

**చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**3న ఫలితాలు..అభ్యర్థుల్లో ఉత్కంఠ**













**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్ ):**
చెదురుమదురు ఘటనలు మినహా తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈవీఎంలలో నిక్షిప్తమైన 2,290 మంది అభ్యర్థుల భవితవ్యం ఈనెల 3న తేలిపోనుంది. ఆ రోజు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. అదే రోజు మధ్యాహ్నానికి గెలుపోటములపై స్పష్టత రానుండగా, సాయంత్రానికి పూర్తి ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈసారి అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోరు హెూరాహెూరీగా సాగటంతో ఓటరు తీర్పు ఎలా ఉండబోతుందన్న దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఐదు గంటలకే ముగియగా, అప్పటి వరకు క్యూలో ఉన్న వారిని కూడా అనుమతించటంతో కొన్నిచోట్ల పొద్దుపోయే వరకు పోలింగ్ కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, సుమారు రెండున్నర లక్షలమంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అన్ని నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను బరిలోకి దింపగా, ఈసారి స్వతంత్రులు కూడా భారీగానే రంగంలోకి దిగారు.

లెక్కింపునకు ఏర్పాట్లు
3న జరగనున్న ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. మొత్తం 49 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసింది. 119 నియోజకవర్గాలకు గాను 119 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న పది నియోజకవర్గాలు మినహా ఒక్కో నియోజకవర్గంలో 14ం1 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, పటాన్‌చెరు తదితర నాలుగు నియోజకవర్గాల్లో 400లకుపైగా పోలింగ్ కేంద్రాలు ఉండటంతో ఈ నియోజకవర్గాల్లో 20ం1 టేబుళ్లు.. రాజేంద్రనగర్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, కూకట్‌పల్లి, మేడ్చల్ తదితర ఆరు నియోజకవర్గాల్లో 500లకుపైగా పోలింగ్ కేంద్రాలు ఉండటంతో 28ం1 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు. లెక్కింపులో జాప్యం జరగకుండా ఉండేందుకే ఈ ఏర్పాట్లు. తెలంగాణ శాసనసభ ఎన్నికలకు నవంబర్ 3న షెడ్యూల్ విడుదల కాగా, 28న ప్రచారానికి తెరపడింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇవి మూడో ఎన్నికలు. గత రెండు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అద్వితీయ మెజార్టీతో విజయం సాధించింది. ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ నమోదు చేస్తామన్న ధీమాతో ఉంది.


ఫలితాలపై ఉత్కంఠ
ఎన్నికల ఫలితాలపై రాజకీయ పార్టీలు, అభ్యర్థులతోపాటు ప్రజల్లోనూ తీరని ఉత్కంఠ నెలకొన్నది. గతంలో వచ్చిన సర్వేలు, పోలింగ్ ముగిసిన తర్వాత వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల మధ్య పొంతన లేకుండా ఉండటంతో ఫలితాలు ఎలా ఉంటాయన్న దానిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. చాలా నియోజకవర్గాల్లో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ద్విముఖ పోటీ నెలకొనగా, కొన్నిచోట్ల బీజేపీ కూడా బలంగా ఉండటంతో త్రిముఖ పోటీ ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాత్రం వేటికవే గెలుపుపై ధీమాగా ఉన్నాయి.

పోస్టల్ బ్యాలెట్ల కోసం ప్రత్యేక టేబుళ్లు
ఈసారి పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేకంగా టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 500 ఓట్లకు ఒకటి చొప్పున టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోపు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేయాలని నిర్ణయించారు. ఒకవేళ ఈవీఎంల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకుంటే, చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపును నిలిపేసి పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాతే చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈసారి 119 నియోజకవర్గాలకుగాను దాదాపు రెండున్నర లక్షల పోస్టల్ బ్యాలెట్లు జారీచేశారు.

# గ్రేటర్ పోలింగ్ 49%

**హైదరాబాద్ జిల్లా పోలింగ్ 46.56 శాతం**

**రంగారెడ్డి జిల్లాలో 59.94% మేడ్చల్ జిల్లాలో 56%**



**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్ ):**
ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కల్పించినా గ్రేటర్ ఓటరు మారలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వారీగా మొత్తం ఓటింగ్‌ను పరిశీలిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికల కంటే గణనీయంగా తగ్గింది. బస్తీ ఓటర్లు మినహా నగరంలో యువకులు, విజ్ఞానవంతులు ఓటు హక్కును వినియోగించుకోలేదు. తెలంగాణలో మూడు సార్లు జరిగిన ఓటింగ్ సరళిని గమనిస్తే హైదరాబాద్, చుట్టూరా ఉన్న జిల్లాల్లోనే తక్కువగా ఉండగా, తాజా ఓటింగ్ కూడా 50శాతం లోపే ఉంది. పాత నగరంలోని పలు నియోజకవర్గాలతోపాటు, కోర్ సిటీలోనూ ఇదే తరహా పోలింగ్ శాతం నమోదు కావడం ప్రతి ఎన్నికలలో సర్వసాధారణంగా మారింది.
గురువారం జరిగిన శాసన సభ ఎన్నికలను గత ఎన్నికలతో పోల్చుకుంటే నగర ఓటర్లలో పెద్దగా మార్పు కన్పించడం లేదు. తీరు మారని ఓటరు సెలవు దినాన్ని ఎంజాయ్ చేస్తూ ఇళ్లకే పరిమితమయ్యారు. మొత్తం ఓటర్లతో పోల్చితే పోలింగ్ కేంద్రాలకు వచ్చే సంఖ్య గణనీయంగా తగ్గింది. తెలంగాణలో మూడుసార్లు జరిగిన ఓటింగ్ సరళిని గమనిస్తే గ్రేటర్ చుట్టూరా ఉన్న జిల్లాల్లోనే తక్కువగా ఉండగా, తాజా గ్రేటర్ లో ఓటింగ్ 49.03 శాతం ఉంది. హైదరా బాద్ జిల్లా వ్యాప్తంగా 46.56, రంగారెడ్డి జిల్లా పరిధిలో 59.94, మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 56 శాతం ఓటింగ్ నమోదైంది.

మార్పు రావడం లేదు..
గ్రేటర్ వ్యాప్తంగా నమోదైతున్న ఓటింగ్ సరళిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఓటు హ క్కు ప్రాధాన్యతను వివరిస్తున్నా హైదరాబాద్‌లోనే ఓటు వేసేందుకు గడప దాటడం లేదు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండగా, గతంలో అతి తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాలపై మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇందులో ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉంటుందే.. కానీ, పోలింగ్ రోజున ఆ ఓటు వినియోగంలోకి రావడం లేదు. కోర్ సిటీతో పాటు, హైదరాబాద్ చుట్టూరా ఉన్న అన్ని జిల్లాల్లోనూ ఇదే తరహా ట్రెండ్ నడుస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది.

పెరగని ఓటింగ్ శాతం
2014 నుంచి ఇదీ మూడో ఎన్నిక. 2014, 2018లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2019లో జీహెచ్ఎంసీ, 2019 లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఓటింగ్ సరళిని గమనిస్తే%ా% ప్రతి ఎన్నికల్లోనూ పెద్ద మార్పు ఉండటం లేదు. సగటున 55 శాతం లోపే ఓటింగ్ నమోదు కావడం పలు నియోజకవర్గాల్లో సర్వసాధారణంగా మారింది. హైదరాబాద్ జిల్లాల్లో మొత్తం 15 నియోజకవర్గాలు ఉండగా, 2014లో సగటున 51.5 శాతం, 2018లో 50.3 శాతం మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గతం కంటే.. తగ్గిన ఓటింగ్
హైదరాబాద్ చుట్టూరా ఉన్న రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల వారీ ఓటింగ్ సరళిని పరిశీలిస్తే%ా% 2018 కంటే గణనీయంగా తగ్గింది. సాయంత్రం ఐదున్నర గంటల వరకు విడుదల చేసిన జాబితా ప్రకారం 23 నియోజకవర్గాల సగటు గతం కంటే 10-15 శాతం తక్కువగా నమోదైంది. మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా ఓటరు గడప దాటకపోవడంతో చివరి వరకు కూడా ఓటింగ్ శాతం ఏమాత్రం పెరగడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈసారి తక్కువ ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం ఎన్నికల అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# గ్రేటర్‌లో ప్రశాంతంగా పోలింగ్

**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్ ):**
గ్రేటర్‌లో శాసనసభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, యాకుత్‌పుర నియోజకవర్గంలో చిన్నా చితక సంఘటనలు మినహా అన్నీ చోట్ల పోలింగ్ ప్రశాంతంగా ముగించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 20వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనగా..వేకువ జాము నుంచి రాత్రి వరకు విశ్రాంతి లేకుండా శ్రమించారు. అధికారులందరూ సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులు మూడు దఫాల్లో విధులు ఎలా నిర్వహించాలన్న అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

మోడల్ పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ముందుగా ఖరారు చేసిన రూట్లలో గురువారం రాత్రి సమయానికి ఈవీఎంలను పకడ్బందీగా స్ట్రాంగ్ రూములకు చేర్చారు. స్ట్రాంగ్ రూముల వద్ద 144 సెక్షన్‌తోపాటు మూడంచెల భద్రత విధానాన్ని ఏర్పాటు చేశారు. తొలి అంచెలో పారా మిలిటరీ, రెండో అంచెలో సాయుధ సిబ్బంది, మూడో దశలో సివిల్ పోలీసులు భద్రతా విధుల్లో ఉంటారు. అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా ఫైరింజన్లను అందుబాటులో ఉంచారు. ఈ నెల 3న జిల్లాలోని ఏడు చోట్ల ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు.

బస్తీల్లో భారీగా పోలింగ్
పోలింగ్‌కు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఉదయం 11 గంటల వరకు మందకొడిగా సాగారు. మధ్యాహ్నం తర్వాత ఓటర్లు భారీ పోటెత్తారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్ల ఉన్న వారందరికీ అవకాశం కల్పించగా, కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. విద్యావంతులు అధిక సంఖ్యలో పోలింగ్‌కు దూరంగా ఉండగా..బస్తీ వాసులు భారీ తరలివచ్చారు. పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు తరలించారు. జిల్లా




ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

# ప్రజల ఆశీర్వాదం మాకే

## హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కొత్త చరిత్ర సృష్టిస్తారు

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్ ):**
తెలంగాణ ప్రజల ఆశీర్వాదం తమకే ఉన్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. ఇప్పటికే తెలంగాణను సాధించి రికార్డు సృష్టించిన సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా మరో చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మంచి వాళ్లు ఉండాలని, మంచి చేసినోళ్లే ఉండాలని గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భావించారని పేర్కొన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లో ఉన్న పెద్దమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పింక్ వేవ్ వచ్చిందని చెప్పారు. పింక్ వేవ్ స్పందన చూస్తే తమను ప్రజలు పెద్దఎత్తున ఆశీర్వదించి చరిత్ర సృష్టించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.




అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హెడ్‌ఆఫీస్ నుంచి చాలా ప్రోత్సాహం లభించిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

నిండు గర్భిణి.. చాటింది ఓటు ఖ్యాతిని
ఓ నిండు గర్భిణి.. పురిటినొప్పులు భరిస్తూనే ఓటేసి ప్రజాస్వామ్య దేశంలో ఓటుకున్న ఖ్యాతిని చాటిచెప్పింది. తన ఓటు వృథా కాకూడదన్న సంకల్పంతో ఓటు హక్కు వినియోగించుకున్నది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని మేడికొండకు చెందిన మాధవి గురువారం మధ్యాహ్నం ఓటు వేసి కాన్పు కోసం అయిజకు వెళ్లాలని నిర్ణయించుకున్నది. అదే సమయంలో పురిటి నొప్పులు మొదలుకాగా.. కుటుంబసభ్యులు హుటాహుటిన పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించారు. అనంతరం 108లో అయిజ పీహెచ్‌సీకి తరలించగా.. డాక్టర్లు సాధారణ కాన్పు చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు, డాక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు.

# సైబరాబాద్‌లో ప్రశాంతంగా పోలింగ్

## సుడిగాలి పర్యటన చేసిన సీపీ స్టీఫెన్

**హైదరాబాద్, నవంబర్ 30 (అక్షరం న్యూస్ ):**
సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని 13 నియోజకవర్గాలలో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ చాలా చోట్ల సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. ఐదు గంటల్లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో మొత్తం 3,202 పోలింగ్ స్టేషన్‌లలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కమిషనరేట్ పరిధిలో 655 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించిన పోలీసులు ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ (పీఎస్ఐఓసీ) నుంచి కమిషనరేట్ పరిధిలో జరిగిన ఎన్నికల తీరును, పోలింగ్ కేంద్రాల వద్దనున్న క్యూఆర్‌టీ వాహనాలకు అమర్చిన జీఐఎస్ వ్యవస్థ నుంచి రియల్ టైమ్ లొకేషన్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించారు. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాసరావు, సందీప్, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి బాలానగర్ జోన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ, కుత్బుల్లాపూర్, నిజాంపేట, హఫీజ్‌పేట్, జగద్గిరిగుట్ట, జీడిమెట్లలోని పలు పోలింగ్ కేంద్రాలు, మాదాపూర్ జోన్ పరిధిలోని మలేషియన్ టౌన్‌షిప్, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి తాండ తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేసి, అక్కడ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.అనంతరం, రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని సిక్‌చావనిలోని గురునానక్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం, హసన్‌నగర్‌లోని లబ్బీ హైస్కూల్ పోలింగ్ కేంద్రాలను సీపీ సందర్శించి, అక్కడి పోలింగ్ సరళిని పరిశీలించారు.





## వైరా నియోజక వర్గంలో 86.32 శాతం పోలింగ్..

ఖమ్మం/ వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)

వైరా ఎస్ టి నియోజక వర్గం 115 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 86.32 శాతం ఓట్ల పోలైనవి. వైరా రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ ప్రకటించిన వివరాల ప్రకారం 1,93,069 మంది ఓటర్లకు గాను,పురుషులు 81,591మంది,స్త్రీలు 85,061మంది ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. సింగరేణి మండలం లో పురుష ఓటర్లు 22,176,స్త్రీలు 22,832. కొణిజర్ల మండలంలో పురుష ఓటర్లు 23,798,స్త్రీలు 25,027.వైరా మండలం లో పురుష ఓటర్లు 21,220 స్త్రీలు 22,880. జూలూరు పాడు మండలం లో పురుష ఓటర్లు 13,614, స్త్రీలు 14,018,ఎన్కూర్ మండలం లో పురుష ఓటర్లు 13,249, స్త్రీలు 14,248మంది ఉన్నారు. కాగా సింగరేణి మండలం లో 18564 మంది పురుషులు,18941 మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించు కున్నారు. కొణిజర్ల మండలంలో 21378 పు ,22,341 స్త్రీ, వైరా మండలం లో 17,853 పు, 19,102 స్త్రీ, జూలురు పాడు మండలం లో 11,944 పు, 12,178 స్త్రీ, ఏ నుకూరు మండలం లో 11,852 పు, 12,499 మంది స్త్రీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారు. మొత్తం 86.32 మంది ఓటు వేశారు.



## వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అదేవిధంగా అత్యధిక మెజార్టీతో చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందాలని అన్నారు ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి ఎంతో స్వామ్యుడని తాను పెద్దపల్లి ఎంపి గా పెద్దపల్లి నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారని ప్రతి గ్రామంలో తన అభిమానులు ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మి చిన్నస్వామి వార్డు సభ్యులు అల్లం సతీష్ చింతం కుమార్ స్వామి క్యాతం వెంకటేశ్వర్లు నాగపూరి రవితో పాటు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని దాదాపు అన్ని పోలింగ్ బూతుల్లో అన్ని గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది కొన్ని గ్రామాల్లో చెదురు ముదురు సంఘటన తప్ప ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు 18 సంవత్సరాల పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ముఖ్యంగా ఈ ఎన్నికల్లో యువత చాలా ప్రాధాన్యత చూపించారు దీనివల్ల ఏ పార్టీకి లాభం జరుగుతుందో వేచి చూడాలి ఈ నేపథ్యంలో కొంత అధికార పార్టీకి భారీ దెబ్బ తగులుతుందని ఆరోపణలు అధికార పార్టీ కారు గుర్తుకు కొంత గ్రామాలలో ఉన్న నాయకులు వాళ్ల ప్రవర్తన చూసి కొంత అధికార పార్టీకి నష్టం కలిగిస్తుందని విమర్శలున్నాయి ఏది ఏమైనా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అందరూ ఊపిరిపించుకున్నారు ఇక ఓటరు దేవుళ్ళు తమ ఓటు హక్కును వినియోగించుకొని అభ్యర్థుల భవిష్యత్తు ఈవీఎం బాక్స్లో నిక్షిప్తమైనవి ఇక డిసెంబర్ 3న ఈ ఫలితాలు వెలువడనుంది అప్పటికి ఎవరి భవిష్యత్తు ఎలా ఉందో వేచి చూడాల్సి ఉంది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్















- **జిల్లాలో సాయంత్రం5 గంటల వరకు 66.40 శాతం ఓటింగ్**
- **స్వల్ప ఘటనలు మినహా అంతా ప్రశాంతం**
- **ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ నవంబర్.30/ అక్షరం న్యూస్బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డా. ప్రియాంక అల వెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఐదు నియోజవర్గాలైన కొత్తగూడెం ,పినపాక, భద్రాచలం, ఇల్లందు ,అశ్వారావుపేట నియోజకవర్గాల్లో ఉదయం 7గం నుంచి ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరి నిలబడి ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొన్నారు. మధ్యాహ్నం 3గం 58.39 శాతం గా నమోదైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏకంగా పెరిగి పోలింగ్ సమయం ముగిసే లోపు అధికారిక సమాచారం ప్రకారం 66.40 శాతం గా నమోదైంది.

1)కొత్తగూడెం ॥ 49.70 %
2)భద్రాచలం,ఎస్టీ ॥63.00%
3)పినపాక ,ఎస్టీ ॥63.01%
4)ఇల్లందు, ఎస్టీ ॥56.91%
5)అశ్వారావుపేట, ఎస్టీ॥63.75%

### కొత్తగూడెం నియోజకవర్గంలో 64.73శాతం ఓటింగ్ నమోదు

కొత్తగూడెం నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు 64.73 శాతం మంది ఓటు వేయడం జరిగిందని అధికారికంగా ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 1095 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన జిల్లా యంత్రాంగం, పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటింగ్ మంద కొడిగా సాగినప్పటికీ పోలింగ్ ఆఖరి సమయం నాలుగు గంటల మధ్య అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. పాల్వంచ మండలం, సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా గల 72 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొత్తగూడెం 3 ఇంక్లైన్ నందు గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ డా. వినీత్.జి ఐపిఎస్ తన సతీమణి ప్రీతితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా బి.అర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మరియు కుటుంబ సభ్యులు పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ 80వ బూత్ నెంబర్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే సీపీఐ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాస్టర్ ఈ కె విద్యాలయంలోని 207 పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరుస్తున్నదని అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే సమయం ఉన్నదని, ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం నాలుగు గంటల వరకే పోలింగ్ ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ పూర్తవడంతో ఈవీఎంలు సీజ్ చేసి స్ట్రాంగ్ రూముకు తరలించారు. మండల కేంద్రాల్లో నాలుగు గంటలకు పోలింగ్ కేంద్రాల వద్ద గేట్లు మూసివేసి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లతో ఓటు వేయిస్తున్నారు.

### ఈవీఎంలు లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల పటిష్ట భద్రత

పోలింగ్ ప్రక్రియ ముగింపు అనంతరం ఐదు నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల నుంచి కట్టుదిట్టమైన భద్రతా నడుమ పోలింగ్ మెటీరియల్ ను అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించారు. డిసెంబరు 3న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించారూ. ఈవీఎంల భద్రత ను ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్షర్ డాక్షర్ ప్రియాంక అల పరిశీలించారు. సీసీ టీవీ లు ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు చెవ్వారు. అపరిచిత వ్యక్తులను పరిసరాల్లో అనుమతి లేదని పేర్కొన్నారు.

### ఎల్చిరెడ్డిపల్లి పోలింగ్ బూత్ వద్ద రేగా కు చుక్కెదురు, అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు

పినపాక మండలం.. ఎల్చిరెడ్డిపల్లి పోలింగ్ బూత్ కి విజిట్ కు వచ్చిన బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుకు చుక్కెదురైంది.

పోలింగ్ బూత్ కి విజిట్ కు వచ్చిన రేగా ఓటు వేసేందుకు వచ్చిన మహిళను అసభ్య పదజాలంతో తిట్టారని నిరసన తెలుపుతూ రేగా ను అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు. బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఓ మహిళా ఓటర్ ను నెట్టివేయటంతో గొడవకు దారితీసిందని ఒక సందర్భంలో ఒకరికొకరు పరస్పర నెట్టివేసుకుని నినాదాలకు దిగారు. పోలీసులు కలగదీసుకుని స్వల్ప లాటి ఛార్జ్ చేయడంతో చేదిరిపోయారు. ప్రస్తుతం పరిస్థితి సద్దుమణిగింది.

# వైరా నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతం









ఖమ్మం/వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని వైరా కొణిజర్ల ఏన్కూరు జూలూరుపాడు సింగరేణి మండలాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.. నియోజకవర్గంలో ఒక లక్ష 93 వేల 69 ఓట్ల గాను 1,66 వేల 669 ఓట్లు పోలింగ్ నమోదు అయ్యాయి.. నియోజకవర్గస్థాయిలో 86.32 శాతం ఓటర్లు పోలింగ్ నమోదు చేశారు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్లు ఓటు హక్కును నమోదు చేసుకున్నారు ఏనుకూరు మండలంలో రెండు గ్రామాల్లో ఓటర్లు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన చేశారు. మొత్తంగా నియోజకవర్గంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఏసిపి రహమాన్ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలింగ్ పూర్తయిన అనంతరం ఈవీఎం బాక్సును ఎన్నికల అధికారులు ఏర్పాటుచేసిన బస్సులలో వైరాకు తరలించి ఎన్నికల అధికారులకు అప్పగించారు. వైరా రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ పర్యవేక్షణ చేశారు.

# పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు..







- **సాయంత్రం ఐదు గంటల వరకు 69.45% నమోదు**
- **రాత్రి వరకు కొనసాగిన పోలింగ్**
- **గట్టి పోలీస్ భద్రత మధ్య పోలింగ్**

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 30 అక్షరం న్యూస్

రాష్ట్ర సాధారణ ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన ఎన్నికలు పెద్దపెల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. చాలా పోలింగ్ కేంద్రాల్లో రాత్రి వరకు పోలింగ్ సాగింది. ఉదయం నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మంద కోడిగా సాగిన పోలింగ్ సాయంత్రం నుండి వేగవంతమైంది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లిన ఓటర్లు రాత్రి 8:30 వరకు ఓటింగ్ వేశారు. దీంతో పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. పెద్దపల్లి జిల్లాలో రామగుండం పెద్దపల్లి నియోజకవర్గాల్లో ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల ప్రక్రియ ముగిసింది. సాయంత్రం లోపు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగింపు వరకు రామగుండం నియోజకవర్గంలో 67.21%, పెద్దపెల్లి నియోజకవర్గం 67.1% పోలింగ్ శాతం నమోదయింది. మంథని నియోజక వర్గంలో 4 గంటల వరకు ముగించగా 74.12% పోలింగ్ నమోదు అయింది. పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాలు కలిపి సాయంత్రం ఐదు గంటల వరకు 69.45% పోలింగ్ నమోదయింది. రామగుండం పెద్దపల్లి తోపాటు మంథని నియోజక వర్గం లోని పలు మండలాలలో సుమారు 67 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఆలస్యంగా కేంద్రాల్లోకి వెళ్ళడంతో రాత్రి 8 ఎన్ని గంటలకు పైగా పోలింగ్ కొనసాగింది.

పెద్దపెల్లి జిల్లాలో చెదురు ముదురు సంఘటనలు మినాయిస్తే పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం కొంచెం టెక్నికల్ సమస్యలతో కొంత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు మొరాయించగా, అధికారులు వెంటనే అప్రమత్తం కావడంతో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉండగా పెద్ద పెల్లి పట్టణ కేంద్రంలో 89 నంబర్ గల పోలింగ్ కేంద్రంలో 30 నిమిషాలపాటు ఈవీఎం మొరాయించింది. అదేవిధంగా పెద్దపెల్లి మండలంలో పెద్దకల్వల, భోజన్నపేట పోలింగ్ కేంద్రాల్లో 30 నిమిషాల పాటు ఈవీఎంలు మొరాయించాయి. దీంతో పాటు ఓదెల మండలం గుండ్లపల్లి పోలింగ్ కేంద్రంలో కూడా కొంత సమయం వరకు ఈవీఎం ముురాయించింది. అదే మండలంలో గూడెం గ్రామంలో రోడ్డు వద్ద కొంతమంది పోకిరి వాళ్లు మద్యం సీసాలు పగలగొట్టి అల్లరి చేశారు. మడక గ్రామంలో ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రచార నిమిత్తం ఒకరికొకరు గొడవకు దిగారు. అదేవిధంగా ఎలిగేడు మండలంలో బీఆర్ఎస్ నాయకులు పలు వార్డుల్లో డబ్బులు పంచుతూ ఓటర్లను ప్రభావితం చేస్తుండగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని పెద్దపెల్లి ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. చిన్న చిన్న సమస్యలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

# ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు





కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 30 అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలలో శాంతియుత వాతావరణం లో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజేష్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు యువకులు పెద్ద ఎత్తున బారులు తీరారు. మండల వ్యాప్తంగా భారీగా పోలింగ్ శాతం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఏది ఏమైనా పోలింగ్ ప్రశాంతంగా జరగడం జరిగింది.

# గొల్లగూడెంలో ఓట్ హక్కు వినియోగించుకున్న తుమ్మల..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మంలోని గొల్లగూడెంలో ఓటుకు వినియోగించు కున్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు దంపతులు

కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల కామెంట్స్

తెలంగాణ లో ప్రజాస్వామిక ప్రభుత్వం లేదు అవినీతి అరాచక పాలన సాగుతుందినలభై ఏళ్ల రాజకీయ జీవితం చూసిన జిల్లా ప్రజానీకం కాంగ్రెస్ కు పట్టం కడతారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది కి పది స్థానాల్లో కాంగ్రెస్ విజయం తెలంగాణ లో కాంగ్రెస్ విజయం సాధించ భోతుంది. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు.

# ప్రజల ఆశీర్వాదం తో జుక్కల్ లో కాంగ్రెస్ పార్టీ హావ కాంత రావు



మద్నూర్ / నవంబర్ 30(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

జుక్కల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం జరుగుతుందని కాంత రావు తెలిపారు. గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంత రావు నియోజక వర్గంలోని ఆయా మండలాల ఎలక్షన్ కౌన్సింగ్ హల్ లను పార్శిలించడం జరిగింది. ప్రజల మద్దతుగా ఏర్పడటం తో తప్పకుండ 3వ తేదీన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలపొందటం జరుగుతుందని తెలిపారు. ఆయా ఎక్కజిట్ పోల్ ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు సాధించి అధికారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఒక చేతుకు గాయం కావడం తో చేతుకు పట్టీలు కట్టుకొని ఎన్నికల పోలింగ్ సెంటర్లను పర్శిలించడం జరిగింది.

# రామగుండం నియోజకవర్గంలో 68.71 శాతం పోలింగ్..

**1,51 860 ఓట్లు పోలింగ్**

జ్యోతి నగర్ నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 68.71 శాతం ఓట్లు పోలయ్యాయి అని రిటర్నింగ్ అధికారి తెలిపారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత కూడా పోలింగ్ బూతుల్లో ఉన్న ఓటర్లు పూర్తిగా ఓటు వేసిన తర్వాత చివరి నివేదిక ప్రకటించారు. 69 11% పురుషులు 76,848 మంది ఓటు వేయగా 68.31% 74,997 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతరులు 25 మందిలో 15 మంది 60 శాతం ఓటు వేశారు. దీంతో గత ఎన్నికలతో పోలిస్తే మూడు శాతం మాత్రమే ఓటింగ్ తగ్గింది. టిఆర్ఎస్ అభ్యర్థి కోరికంటి చందర్ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ కు ఏ మేరకు ఓట్లు పడ్డాయో అనే ఉత్కంఠ ఓటర్లలో నెలకొన్నది. గత ఎన్నికలతో పోలిస్తే బిజెపికి ఈసారి భారీగా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది


# ప్రజాస్వామ్య మునుగడకు ఓటు హక్కు కీలకం

**ఓటు హక్కు వినియోగించుకున్న బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి కామేష్..**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా / కొత్తగూడెం/నవంబర్ 30/ అక్షరంన్యూస్ :

ప్రజాస్వామ్య మును గడకి ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికలు కీలకమని ఆ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని తమ అభిప్రాయాన్ని తెలియజే యాలని బిఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గురువారం ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల 159 వ పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేసి వారిలో చైతన్యం రగిలించడమే బీఎస్పీ పార్టీ మూల సిద్ధాంతమని అన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థిగా ఆ విషయంలో తాను సఫలీకృతమైనట్లు తెలిపారు. అదేవిధంగా బీఎస్పీ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-వెల్గటూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీటిసి సుధారాణి రామస్వామి దంపతులు.

# ప్రశాంతంగా పోలింగ్





వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ఉమ్మడి వెల్గటూర్ ఎండపెల్లి మండల కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలో చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# పోలింగ్ బూత్ వద్దఉద్రిక్తత



- ఒకరినొకరు తోపులాట
- ఓటు వేయకుండా తిరిగి ఇంటిబాట పట్టిన ఓటర్లు..
- వృద్ధులకి, వికలాంగులకి సైరైన వసతులు కల్పించడంలో విఫలమైన అధికారులు..
- సాయంత్రం 5 గంటలకు పూర్తి కావలసిన పోలింగ్ 6 దాటిన కూడ బారులు తీరిన ఓటర్లు
- నత్తనాడక్కన ఈవీఎం లు...



వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతంలో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని మడిపల్లి గ్రామంలో పోలింగ్ బూత్ వద్ద ఉద్రిక్తత నెలకుంది.ఓ మహిళా ఓటర్ ను నెట్టివేయటంతో ఘటన గొడవకు దారితీసింది. క్యూ లైన్లో ఒకరికొకరు నెట్టివేసుకోవడంతో సాల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సాయంత్రం నాలుగు గంటలకు 80 శాతం పోలింగ్ పూర్తికాగా ఇంకా 20 శాతం పోలింగ్ మిగిలి ఉంది. ఈవీఎం మిషన్లు సరిగా పనిచేయకపోవడం వల్ల సమయం ఎక్కువ అవుతుందని ఓటర్లు అంటున్నారు. వృద్ధులకు, వికలాంగులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల ఓటు వేయకుండానే తిరిగి ఇంటి బాట పట్టారు. మరి కొంతమంది ఓటర్లు ఒకరిపై ఒకరు తోసుకుంటూ తొక్కిసలాడుతుండడంతో పోలీసులు కలగజేసుకుని, స్వల్ప లాటి ఛార్జ్ చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఏది ఏమైనప్పటికీ 1328 ఓటర్లు ఉండగా పోలింగ్ బూత్ ఒకటే నిర్వహించారని, ఓటర్లు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సిఎంగా కేసీఆర్ మూడోసారి అమోద ముద్ర వేయనున్న రాష్ట్ర ప్రజలు



## మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర %శీ%న్యూస్ ), నవంబరు 30:**

సిఎంగా కేసీఆర్ ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ప్రజలు అమోద ముద్ర వేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు, ఆయన స్వగ్రామమైన మండలంలోని ఖిలాషాపూర్ లో ఆయన తన భార్యతో కలిసి గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వ సొమ్మును ప్రజల చెంతకు చేర్చిన ఘనత సిఎం కేసీఆర్ దక్కుతందని అన్నారు. దేశంలోనే తెలంగాణ అన్ని రాష్ట్రాల కన్న ఆర్థిక, ఉపాది, తలసరి ఆదాయం. అభివృద్ధితో పాటు



సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని, కేసీఆర్ మూడోసారి అధికారం అప్పజేప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చడం కేవలం కేసీఆర్తోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు గుర్తించి ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టన ఉన్నారని స్పష్టమైందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, వారాల రమేష్, కావటి యాదగిరి, జిట్టే వీరస్వామి, కట్ల సదానందం. కావటి రాజయ్య, మల్కాపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సతీమణితో సర్పంచ్ వాగ్ వివాదం

శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 30(అక్షరం న్యూస్)మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధతో కాచాపూర్ సర్పంచ్ కొండ్ర రాజయ్య వాగ్వివాదం దిగిన సంఘటన జరిగింది.గురువారం శంకరపట్నం మండలం లో జరుగుచున్న పోలింగ్ సర్వేను తెలుసుకునేందుకు డాక్టర్ కవ్వంపల్లి అనురాధ వచ్చారు. మండలంలోని కాచాపూర్ పోలింగ్ కేంద్రానికి అనురాధ పరిశీలనకు రావడంతో సర్పంచ్ కోండ్ర రాజయ్య,ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పోలింగ్ కేంద్రం చేరుకొని వాదనకు దిగడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొల్పింది.అక్కడే ఉన్న పోలింగ్ సిబ్బంది చేరుకొని సర్పంచి,ఉప సర్పంచ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులను పోలింగ్ కేంద్రం నుండి బయటికి పంపించడంతో వివాదం సద్దుమణిగింది

# ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్న కాలే కుటుంబం



మద్నూర్ /నవంబర్ 30(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ మండలం సోనాల గ్రామానికి చెందిన కాలే కుటుంబ సభ్యులు తమ అమూల్యమైనా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. గురువారం రోజున ప్రసన్నజిత్ కాలే కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేయడం జరిగింది. కాలే కుటుంబం తో పాటు మైనారిటీ సీనియర్ నాయకుడు ఖలీల్ పాషా కూడా ఉన్నాడు. ప్రసన్న జిత్ కాలే బీజేపీ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సభ్యుడుగా ఉన్నారు. జుక్కల్ నియోజక వర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తార కు మద్దతుతో పాటు ఆమె గెలుపు కొరకు గ్రామ గ్రామన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎన్నికల ఫలితాలలో బీజేపీ పార్టీ జుక్కల్ ఎమ్మెల్యే గా అరుణ తార అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గెలుపొండటం జరుగుతుందని ఆశభావం వ్యక్త పర్చడం జరుగుతుంది.

# ఓటు హక్కు వినియోగించికున్న పోలీస్ కమిషనర్ దంపతులు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని శాంతి నగర్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలీస్ కమిషనర్ దంపతులు విష్ణు యస్. వారియర్ , హృదయమేనాన్ తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ.. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలోఎన్నికలు జరుగడానికి సహకారించాలని కోరారు.


## ఓటు హక్కు వినియోగించుకున్న వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ఓటు హక్కు వినియోగించుకున్న వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ ఆయన వెంట వైరా మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పొదిలా హరినాథ్, పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, వాడపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

కల్లూరు : తన స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణ పురంలో ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి.

# చంద్రబాబు అరెస్ట్‌పై కెటిఆర్ వ్యాఖ్యలు

- కవిత లిక్కర్ కేసులో అరెస్ట్ వ్యవహారం
- పలు అంశాలు ప్రభావితం చేసిన ఎన్నికలు

హైదరాబాద్,నవంబర్30(అక్షరంన్యూస్)

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై ఆరా మస్తాన్ సర్వేలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. టీడీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ విషయంలో తెలంగాణ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌కు నష్టం చేశాయని ఆరా మస్తాన్ తెలిపారు. బీఆర్ఎస్ చేసిన తప్పుల్లో చంద్రబాబుపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలే అతిపెద్ద తప్పు అని ఆరా సర్వేలో స్పష్టమైంది.'సెటిలర్స్ కాంగ్రెస్ వైపే నిలిచారు. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చడం వల్లే ఆ పార్టీ నష్టపోయింది. కవిత లిక్కర్ స్కాం వల్ల రాష్ట్ర రాజకీయాలు మారాయి. కవితని అరెస్ట్ చేయకపోవడంతో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు నమ్మారు. కవిత అరెస్ట్ కాకపోవడం వల్ల బీజేపీ డౌన్ ఫాల్ అయింది. బీఆర్ఎస్ గెలిచే స్థానాలను బీజేపీ గెలవబోతోంది. బీజేపీ లేకపోతే కాంగ్రెస్ పార్టీకి 90 స్థానాలు వచ్చేవి. ప్రభుత్వ పాలన బాగానే ఉన్నా, ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు అందుబాటులో లేరని విమర్శ ఎక్కువగా ఉంది. సంక్షేమ పథకాలు బాగున్నా, ప్రభుత్వం కుటుంబ పాలనగా మారిందనే అభిప్రాయం ఏర్పడింది.' అని ఆరా మస్తాన్ తెలిపారు.

# కామారెడ్డిలో కెసిఆర్‌ను ఓడిస్తున్నాం

- ప్రజాస్వామ్య తెలంగాణను స్థాపిస్తాం
- మీడియాతో రేవంత్ వెల్లడి

కామారెడ్డి,నవంబర్30(అక్షరంన్యూస్)

కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోబోతున్నారని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విమర్శలు గుప్పించారు. ఓటమి అంచున ఉన్నప్పుడల్లా కేసీఆర్ స్థానాలు మార్చాడని విమర్శించారు.ప్రజలు 'నిద్రపోకుండా పహారా కాసి ప్రజాస్వామ్యాన్ని కాపాడారు. కేసీఆర్‌ను కామారెడ్డిలో ఓడకొట్టి నందుకు ధన్యవాదాలు. ఓటమి అంచున ఉన్నప్పుడల్లా స్థానాలు మార్చారు. మా వాళ్ళు వల వేసి ఇక్కడ ఓడగొట్టడం అభినందనీయం. కామారెడ్డి ఓటర్లు చైతన్యవంతులు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజలు ఓడించారు. శ్రీకాంతచారి ఆత్మకు ప్రగాఢ నివాళి. డిసెంబర్ 3న తన తుదిశ్వాస వదిలాడు. ఆరోజే ఎన్నికల ఫలితం రానుంది. డిసెంబర్



9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. సమాజంలోని చైతన్యంపై మాకు నమ్మకం ఉంది. ఎవరెన్ని రకాలుగా వారించినా పోరాడదాం. ఎక్సిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ పార్టీకి అధికారం రాదని చెప్పడం లేదు. స్థానాలు కొన్ని మారుతాయని మాత్రమే చెబుతున్నాయి. ఫలితాలు తమకు అనుకూలంగా లేవని కేసీఆర్ మీడియా ముందుకు రాలేదు. ఇవ్వాళ చంద్రుడికి మబ్బులు పట్టాయి. కేటీఆర్ కు సవాల్.. ఎక్సిట్ పోల్స్ తప్పంటున్నావు కదా.. ఒకవేళ అవి నిజమైతే నువ్వు ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్తావా. ఈరోజు 7 గంటల నుండే విజయోత్సవాలు జరుపుకోండి. ప్రతిపక్షం, పాలక పక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కేసీఆర్ గెలిస్తే రాజు, ఓడితే బానిస అనేలా పనిచేశారు. కానీ, కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తుంది. సమాజంలో అన్ని వర్గాలకు విశ్వాసం కల్పిస్తుంది. మీడియాకు కూడా ఈరోజు నుంచి స్వేచ్ఛ లభిస్తుంది. మేము పాలకులం కాదు.. సేవకులం. 4 కోట్ల ప్రజలు మనకు సేవ చేసుకునే అవకాశం ఇచ్చారు. మనకు మొదటి, చివరి శత్రువు కేసీఆర్ కుటుంబంలోని నలుగురే. బీఆరెస్ పార్టీకి 25 సీట్లు దాటవని రేవంత్ రెడ్డి అన్నారు.

## మదిరలో కుటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



ఖమ్మం /తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

మధిర పట్టణంలోని సుందరయ్య నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క, కుమారుడు మల్లు సూర్య విక్రమాధిత్య

## సాయి సేవా సమితి వద్ద గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ అన్నదానం



జ్యోతి నగర్ నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎఫ్ సి ఐ సాయి సేవా సమితి వద్ద గురువారం గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంధినేని గోపాల్ రావు తనయుడు లియో ఆర్య నామాదిత్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 200 మందికి అన్నదాన వితరణ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ మనోజ్ కుమార్ అగ్రవాల్ సంధినేని గోపాలరావు దంపతులు స్ఫూర్తి లైన్స్ క్లబ్ కార్యదర్శి బొల్లి రవికుమార్ కోశాధికారి కిరణ్ కుమార్ సీనియర్ లయన్ రమణారావు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న బాణోత్ మదన్ లాల్..



ఖమ్మం/ వైరా నవంబర్ 30( అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గురువారం రాఘునాధపాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నరు.

## ఫర్నీచర్ తయారీ కర్మాగారంలో అగ్నిప్రమాదం

**రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం**

**చిత్తూరు,నవంబర్30( అక్షరంన్యూస్)**

చిత్తూరు జిల్లా వి.కోట మండల కేంద్రంలో ఓ ఫర్నీచర్ తయారీ కర్మాగారంలో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. కె.కొత్తూరుకు చెందిన సయ్యద్.. పత్రపల్లి సమీపంలోని కెజిఎఫ్ రోడ్డులో ఉన్న కోళ్ల ఫారంలో ఫర్నీచర్ తయారీ యూనిట్‌ను నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో షెడ్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గాలి బలంగా వీయడంతో మంటలు షెడ్డు మొత్తం వ్యాపించాయి. క్షణాల వ్యవధిలో షెడ్డులోని ఫర్నీచర్, తయారీ సామగ్రి కాలిబూడిదైంది. దట్టమైన పొగ పరిసరాల్లో వ్యాపించడంతో స్థానికులు చూసి యజమానికి సమాచారం అందించారు. అప్పటికే మంటలు ఎగసిపడుతూ ఫర్నీచర్ కర్మాగారం మొత్తం దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.20 లక్షలు నష్టం వచ్చిందని యజమాని సయ్యద్ ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, విద్యుత్‌శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. స్థానికంగా్గ ÷ర్‌స్టేషన్ అందుబాటులో లేకపోవడం, కుప్పం నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చే సమయానికి కర్మాగారం పూర్తిగా కాలిపోయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా? మద్యం మత్తులో ఎవరైనా నిప్పు అంటిచారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త కుట్రలకు జగన్, కెసిఆర్ ఆజ్యం

**సాగర్ ఉద్రిక్తతలపై రామకృష్ణ వ్యాఖ్య**

**అమరావతి,నవంబర్30( అక్షరంన్యూస్)**

తెలంగాణలో పోలింగ్ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్ కొత్త కుట్రకు తెరలేపారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ వద్ద తెలంగాణ, ఆంధ్ర పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించటం వెనక ఎన్నికల లబ్ధి ఉందని విమర్శించారు. పట్టిసీమలో నీళ్లు ఉన్నా ఇవ్వడానికి జగన్మోహన్ రెడ్డికి మనస్కరించటం లేదని, తెలంగాణలో సెంటిమెంట్ ద్వారా లబ్ధి పొందేందుకే ఈరోజు నాగార్జునసాగర్ వద్ద హైడ్రామా నెలకొందని.. ఇది జగన్మోహన్ రెడ్డి, కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అని ఆరోపించారు. నీటి సమస్యను ఇరు తెలుగు రాష్ట్రాలు చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని రామకృష్ణ సూచించారు.

## సర్వేలు ఎలా ఉన్నా గెలుపు మాదే

**రాజస్థాన్‌లో మరోమారు అధికారం సాధిస్తున్నాం**

**బిజెపికి గెలిచే ఛాన్స్ లేదన్న గెహ్లాట్**

జయపుర,నవంబర్30((అక్షరంన్యూస్)

ఐదు రాష్ట్రాల ఎగ్జిట్ పోల్ ఫలితాలు వచ్చిన తరుణంలో.. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలా ఉన్నా.. రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఒక్క రాజస్థాన్‌లో మాత్రమే కాదని.. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఇతర నాలుగు రాష్ట్రాల్లోనూ బీజేపీ గెలబోదని జోస్యం చెప్పారు. తన వాదనని బలపరిచేందుకు మూడు కారణాలు కూడా ప్రస్తావించారు. మొదటిది.. రాజస్థాన్‌లో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు. రెండోది.. ముఖ్యమంత్రి. అభివృద్ధి పనులు చేయడంలో సీఎంకి తిరుగులేదని స్వయంగా బీజేపీ ఓటర్లే చెప్తారన్నారు. మూడోది.. బీజేపీ నేతల మాటతీరు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాతో పాటు బీజేపీ ముఖ్యమంత్రులు, ఇతర కేంద్రమంత్రులు ఉపయోగించిన భాష ఎవరికీ నచ్చలేదన్నారు. తమ ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు బెదిరింపు, భయపెట్టే పదజాలాన్ని ఉపయోగించారని.. దాన్ని రాష్ట్ర ప్రజలు ఏమాత్రం ఆమోదించరని అన్నారు. అయితే.. బీజేపీకి చెందిన 'మతం కార్డు' వర్కవుట్ అయితే మాత్రం.. రాజస్థాన్‌లో వాళ్లు విజయం సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. కాగా.. ఎగ్జిట్ పోల్ ఫలితాలు మాత్రం బీజేపీదే విజయమని చెప్తున్నాయి. బీజేపీకి 100 నుంచి 130 మధ్య సీట్లు రావొచ్చని.. కాంగ్రెస్‌కి 60 నుంచి 100 మధ్య సీట్లు వచ్చే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు తెలుపుతున్నాయి. మొత్తం 200 స్థానాలు కలిగిన రాజస్థాన్‌లో అత్యధిక సీట్లు బీజేపీ కైవసం చేసుకుంటుందని, తద్వారా ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ జోస్యం చెప్తున్నాయి. మరి.. ఎగ్జిట్ పోల్ ఫలితాలు నిజమవుతాయో? లేక అశోక్ గెహ్లాట్ నమ్మకం నిజం అవుతుందో? డిసెంబర్ 3వ తేదీన తేలిపోనుంది. ఇంతకీ రాజస్థాన్ ఎగ్జిట్ పోల్ పలితాలు ఎలా ఉన్నాయంటే..

## సాగర్ వ్యవహారంలో ఇంతకాలం మౌనమా

**ఇప్పుడు ఉద్రిక్తతలు సృష్టించడం సరికాదు**

**జగన్ తీరుపై మండిపడ్డ పురందేశ్వరి**

అమరావతి,నవంబర్30((అక్షరంన్యూస్)

:ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసమే నాగార్జునసాగర్ వద్ద వివాదం చేస్తున్నారని బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి సర్కార్‌పై దగ్గుబాటి పురందేశ్వరి ఫైర్ అయ్యారు. నాగార్జున సాగర్ వద్దకు పోలీసులను పంపడం చాలా ఘోరం అన్నారు. నాలుగున్నరేళ్లుగా పట్టించుకోకుండా ఇప్పుడు ఎందుకు హడావుడి చేస్తున్నారంటూ విమర్శించారు. గతంలో ఏపీ, తెలంగాణ అధికారులు ఈ విషయంలో ఘర్షణ పడ్డారని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా చేస్తారా? అని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో 400 మండలాల్లో కరవు విలయతాండవం చేస్తుందన్నారు. కానీ, ప్రభుత్వం మాత్రం కేవలం 100 మండలాల్లోనే కరువు ఉందని చెప్పడం రైతులను అవమానించడమేనని తెలిపారు. కరవు విషయంలో క్యాబినెట్‌లో కూడా చర్చ జరగకపోవడం శోచనీయం అన్నారు. అసలు ఏపీలో వ్యవసాయ శాఖ మంత్రి ఎవరు అంటే ప్రజలు వెతుక్కుంటున్నారని దుయ్యబట్టారు. అదే నీటిపారుదల శాఖ మంత్రి ఎవరంటే మాత్రం చెబుతున్నారని తెలిపారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పుకొచ్చారు.

## కామారెడ్డిలో రేవంత్ సోదరుడు

**నాన్ లోకల్ అంటూ అడ్డుకున్న బిఆర్ఎస్**

కామారెడ్డి,నవంబర్30(అక్షరంన్యూస్)

కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కామారెడ్డి బరిలో ఉన్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిని బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. కొండల్‌రెడ్డి స్థానికేతరుడు అని గులాబీ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేసారు. దీనిపై కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉదయం నుంచి బీఆర్ఎస్ నేతలు తనను వెంబడించి దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సజావుగా ఎన్నికలు జరుగకుండా చూస్తున్నారని అన్నారు. పోలీసులు కూడా బీఆర్ఎస్ నేతలకు సహకరిస్తున్నారని కొండల్ రెడ్డి ఆరోపించారు. మరోవైపు కామారెడ్డిలో బయటి వ్యక్తులు తిరుగుతున్నారని, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. నాన్‌లోకల్ కాంగ్రెస్ నాయకులు వస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. పోలింగ్ కేంద్రం వద్ద రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. సున్నితమైన నియోజకవర్గం కావడంతో ఇక్కడ ప్రతీ అంశం కూడా వివాదస్పదంగా మారుతోంది. అయితే మరోవైపు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి కామారెడ్డిలో రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డి తిరుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల రోజు స్థానికేతరులు ఉండాకూడదు అన్న నిబంధన ఉల్లంఘించి మూడు కార్ల కాన్వాయ్‌లో కొండల్‌రెడ్డి కామారెడ్డిలో తిరుగుతున్నారని.. ఇండిపెండెంట్ అభ్యర్థికి పోలింగ్ ఏజెంట్‌గా తప్పుడు పత్రాలు సృష్టించి కామారెడ్డిలోనే ఉన్నారని... గమనించి స్థానిక బీఆర్ఎస్ నాయకులు... నాన్ లోకల్ మనిషివి ఇక్కడ ఎలా ఉన్నావని కొండల్‌రెడ్డితో వాగ్వావాదానికి దిగినట్లు తెలుస్తోంది.

## ఝాన్సీరెడ్డి ఇంటివద్ద పోలీసులు మొహరింపు

మహబూబాబాద్,నవంబర్30(అక్షరంన్యూస్)

: పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి నివాసం దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. యశస్విని రెడ్డి అత్త, ఎన్నారై ఝాన్సీరెడ్డి స్థానికేతరురాలని, బయటకు రావొద్దని ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించారన్న ఆరోపణతో పోలీసులు ఝాన్సీరెడ్డి ఇంటికి వెళ్లారు. ఈ నేపథ్యంలోనే ఝాన్సీరెడ్డిని అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

## నగరంలో ఓటేసిన సినీ ప్రముఖులు

**ఉదయాన్నే క్యూలైన్‌లో నిలబడి ఓటు**

**చిరంజీవి దంపతులు, ఎన్టీర్, అల్లు అర్జున్ తదితురుల ఓటు**

హైదరాబాద్,నవంబర్30(అక్షరంన్యూస్)

తెలుగు చిత్రసీమకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న హైదరాబాద్ నగరంలో సినీ ప్రముఖులు ఉదయమే తరలివచ్చి ఓటేశారు. మెగాస్టార్ చిరంజీవి సహా అల్లు అర్జు, ఎన్టీఆర్ తదితరులు క్యూలో నిలబడి తమ ఓటును వినియోగించుకున్నారు. సంగీత దర్శకుడు కీరవాణి, రాజమౌళి దంపతులు. దర్శకుడు తేజ తదితరులు ఓటేశారు. చిత్రసీమ ప్రముఖులు చాలా మంది నివసించే నగరం ఇది! వాళ్ళకు ఇక్కడ ఓటు హక్కు ఉంది. ఈ రోజు తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో వాళ్ళందరూ ఉదయాన్ని తమ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు ఉదయం ఎనిమిది గంటలకు జూబ్లీ హిల్స్ క్లబ్బులో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కుటుంబంతో కలిసి ఆయన వచ్చారు. చిరు వెంట కుమార్తె శ్రీజ కూడా ఉన్నారు. చిరంజీవి తనయుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు ఓటు హక్కు వినియోగించుకుంటారని సమాచారం ఇచ్చారు. ఓటు వేయడం కోసం మైసూరులో జరుగుతున్న 'గేమ్ ఛేంజర్' చిత్రీకరణకు చిన్న విరామం ఇచ్చి మరీ ఆయన హైదరాబాద్ వచ్చారు. ఇదిలావుంటే మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని చాటేది ఓటని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. కొండాపూర్ చిరాక్ పబ్లిక్ స్కూల్‌లోని 375వ పోలింగ్ బూత్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని ఓటు హక్కు చాటుతుందన్నారు.

# చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్









- మందకొడిగా సాగిన ఓటింగ్
- గ్రామాల్లో బారులు తీరిన ప్రజలు
- నగరంలో అంతంతమాత్రంగానే ఓటింగ్
- ఓటేసిన సినీ, రాజకీయ ప్రముఖులు, అధికారులు
- ఓటు హక్కు వినియోగించుకున్న వికాస్ రాజు
- ఆక్సిజన్ సిలిండర్‌తో వచ్చి ఓటేసిన వృద్ధుడు

హైదరాబాద్,నవంబర్30(అక్షరంన్యూస్)

రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. కొన్ని చోట్ల చిన్నచిన్న ఘర్షణలు తలెత్తినా పోలీసులు వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకొస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 గంటల వరకు 20.64 పోలింగ్ శాతం నమోదైందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. అత్యధికంగా అదిలాబాద్‌లో 30. 65 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా హైదరాబాద్‌లో 12.39 శాతం నమోదైంది. మధ్యాహ్నం తరువాత ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని ఈసీ భావిస్తోంది. ఉదయం నుంచే ప్రజలు క్యూ లైన్లో ఉంటూ ఓటు వేశారు. సిఇసి వికాస్ రాజ్ హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ లో ఓ పోలింగ్ కేంద్రంలో తన సతీమణితో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటేయాలని అన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు, సినీ ప్రముఖులు పలువురు తమ ఓటును వినియోగించుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు భారీ మొత్తంలో క్యూలైన్లలో బారులు తీరారు. అయితే, కొన్నిచోట్ల ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జనగామ, కామారెడ్డి, నాగర్ కర్నూల్, కొత్తగూడెం, పాలేరులో చిన్నపాటి ఘర్షణలు జరిగాయి. దాంతో ఆయా జిల్లాల ఘటనలపై సీఈఓ వికాస్ రాజ్ ఆరా తీశారు. వెంటనే ఘర్షణలను అదుపు చేయాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులకు సీఈఓ ఆదేశించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని డీజీపీని ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడక్కడ జరుగుతున్న గొడవలపై డీజీపీతో మాట్లాడిన సీఈఓ వికాస్ రాజ్.. పోలింగ్ సాయంత్రం వరకు జరగాల్సి ఉన్నందున సమస్యలు లేకుండా చూడాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 7 గంటలకు మొదలైంది.ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 9 గంటల వరకూ 7.78 శాతం పోలింగ్ నమోదైంది. తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ సందడి కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రావ దగ్గర క్యూ కట్టారు. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులూ, ఇతర అధికారులు కూడా ఓట్లు వేయడానికి తరలివచ్చారు. అయితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఓ లెక్క.. హైదరాబాద్ ఒక్కటి మరోలెక్క అన్నట్టు పరిస్థితి మారింది. ఈ ఏడాది కూడా హైదరాబాద్ లో ఓటింగ్ శాతం తక్కువే నమోదయ్యేట్టుంది. తెలంగాణ వ్యాప్తంగా అతి తక్కువ ఓటింగ్ హైదరాబాద్ లోనే కావడంతో ఈ చర్చ జరుగుతోంది. ఎన్నికల రోజును ప్రభుత్వం పెయిడ్ హాలిడేగా ప్రకటిస్తోంది. ప్రైవేటు సంస్థలు కూడా దీన్ని అమలు చేస్తున్నాయి. అయినా ఓటేసేందుకు ఓటర్లు పెద్దగా ఉత్సాహం చూపించడం లేదు. బారెడు పొ÷-దదెక్కినా ఏదో వీకెండ్ రోజు రిలాక్సవుతున్నట్టు ఇల్లు దాటి బయటకు రావడం లేదు. ఇల్లు కదలనివారు కొందరైతే...హాలిడే వచ్చిందంటూ సొంత పనులు చూసుకుంటున్నవారు మరికొందరు. సెలవు ప్రకటించి మరీ ఓటేయమంటే భాగ్యనగర వాసుల తీరు ఇలా ఉంది. ఇకపోతే పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. ఉదయం 11 గంటల వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 20.64 శాతం మేర పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 30.65 శాతం పోలింగ్ నమోదుకాగా.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 12.39 శాతం పోలింగ్ నమోదైంది. తెలంగాణలో పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం దాటినప్పటికీ ఇంకా ఆశించినంతగా పోలింగ్ శాతం నమోదు కాలేదు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ మందకోడిగా సాగుతోంది. ఓటింగ్ శాతం పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సెలవులు కూడా ఇచ్చింది. కానీ, కొంత మంది ఓటు వేయకుండా ఈ సెలవు రోజును ఇతర పనులకు వాడుకుంటున్నారు. ఇలాంటి వారికి కనువిప్పు కలిగేలా, వాళ్ల బాధ్యతను గుర్తు చేసేలా కొంత మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన తీరు ఎంతో స్ఫూర్తిని కలిగిస్తోంది. లివర్ సిరోసిస్ తో బాధ పడుతున్న ఓ పెద్దాయన ఆక్సిజన్ సిలిండర్ సహాయంతో ఓటు వేయడానికి వచ్చారు. గచ్చిబౌలి ప్రాంతంలోని ఉఖీం క్వార్టర్స్ పోలింగ్ బూత్ లో ఈ ఘటన జరిగింది. శేషయ్య అనే 75 ఏళ్ల వయసున్న వ్యక్తి గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ స్ప్రింగ్స్‌లో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఆయన లివర్ సిరోసిస్ తో బాధ పడుతున్నారు. ఓటు వేయడం బాధ్యతగా భావించి.. ఓ పౌరుడిగా తన కర్తవ్యం అని ఆయన చాటుకున్నారు. ఏకంగా ఆక్సీజన్ సిలిండర్, మాస్క్ తో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. 1966 నుంచి తాను మిస్ అవ్వకుండా ఓటు వేస్తున్నానని చెప్పారు. దీంతో ఆయన ఎంత మందికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.

## ఓటుహక్కు వినియోగించుకున్న కెసిఆర్ బలగం

- చింతమడకలో ఓటేసిన కెసిఆర్ దంపతులు
- హైదరాబాద్‌లో ఓటేసిన కెటిఆర్, కవిత
- సిద్దిపేటలో ఓటు వినియోగించుకున్న హరీష్ రావు
- కవిత వ్యాఖ్యలపై కేసు నమోదుకు వికాస్ రాజ్ ఆదేశం

తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిద్దిపేట మండలం చింతమడకలోని పోలింగ్ కేంద్రానికి సతీసమేతంగా వచ్చిన కెసిఆర్ తన ఓటు వేశారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రానికి రాని చింతమడక ఓటర్లు..కేసీఆర్ రాగానే భారీ సంఖ్యలో క్యూ కట్టారు. ఓటు వేసిన అనంతరం బయటకు వచ్చిన సీఎం ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం కేసీఆర్ దంపతులు హైదరాబాద్ కు బయలదేరారు. కేసీఆర్ దంపతుల వెంట మంత్రి హరీష్ రావు కూడా ఉన్నారు. చింతమడక గ్రామంలో సతీమణి శోభతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామంలోని 13వ పోలింగ్ కేంద్రంలో సీఎం దంపతులు ఓటు వేశారు. సీఎంకు చింతమడక గ్రామం ఒక సెంటిమెంట్‌గా ఉంటోంది. సీఎం దంపతులు చింతమడకకు రావటంతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఓట్ల లిస్టులో కేసీఆర్ సీరియల్ నెంబర్ 158గా ఉంది. అలాగే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. బంజారాహిల్స్ నందినగర్ ప్రాంతంలో ఓ పోలింగ్ బూత్‌లో తన భార్య శైలిమతో కలిసి ఓటు వేశారు. పోలింగ్ బూత్ బయట మీడియాతో మాట్లాడారు. తెలంగాణ పౌరుడిగా తన ఓటు హక్కు వినియోగించు కున్నానని అన్నారు. దీంతో తన బాధ్యత తాను నెరవేర్చుకున్నానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేవాళ్లకే తాను ఓటు వేసినట్లుగా కేటీఆర్ తెలిపారు. అభివృద్ధి కోసం పాటు పడే పార్టీకి, ఒక మంచి నాయకుడికి ఓటు వేశానని చెప్పారు. తెలంగాణలో ఓటు ఉన్న వారు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. పట్టణ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ కవిత ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారు. బంజారాహిల్స్‌లోని నందినగర్ ప్రాంతంలో డీఏవీ స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో కవిత ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఆ తర్వాత కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజలు అందరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని అందరూ ఓటు వేయాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించేలా కవిత వ్యాఖ్యలు చేశారు. తమకు ఓటు వేయాలనే వ్యాఖ్యలు చేయకూడదనే నిబంధనలు ఉన్న సంగతి తెలిసిందే. కవిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం కవితపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి హరీశ్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి సిద్దిపేటలో ఓటు వేశారు. భార్య శ్రీనిత, తనయుడు అర్చిస్ మాన్‌తో కలిసి వచ్చిన మంత్రి ఓటు వేసి.. ప్రజలంతా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బిగ్ షాక్ తగిలింది. ఓటు వేసిన అనంతరం పోలింగ్ బూత్ బయట ప్రచారం చేయడంతో కవితపై ఫిర్యాదు అందినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. దీనిపై డీఈవోకు ఆదేశాలిచ్చామని ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయిందని చెప్పారు. తెలంగాణ ఎన్నికల సరళిపై మీడియాతో మాట్లాడిన వికాస్ రాజ్ ..రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతోందిని తెలిపారు. ఈవీఎం సమస్యలు వచ్చిన దగ్గర కొత్తవి మార్చామని వెల్లడించారు. రూరల్ లో పోలింగ్ శాతం బాగానే ఉందన్న ఆయన.. అర్బన్ ఏరియాల్లో ఇంకా పోలింగ్ శాతం పెరగాలన్నారు. అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణలు జరిగాయని,జరిగిన ప్రతి కంప్లైంట్స్ పై డీఈవోలను రిపోర్ట్ అడిగామన్నారు వికాస్ రాజ్. ఉదయం 11గంటల వరకు 20.64శాతం నమోదు అయిందని తెలిపారు.



## నాగార్జునసాగర్ వద్ద ఉద్రిక్తత

- బలవంతంగా నీటిని విడుదల చేసుకున్న ఎపి అధికారులు
- ఇరువైపులా మొహరించిన పోలీసులు
- ఇదంతా కెసిఆర్ కుట్ర అన్న కోమటిరెడ్డి
- రాజకీయనాయకులు స్పందించవద్దన్న వికాస్ రాజ్

నల్గొండ,నవంబర్30(అక్షరంన్యూస్)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ప్రాజెక్ట్ 26 గేట్లలో చెరో 13 గేట్ల వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. ముళ్ళ కంచె, టెంట్లు వేసుకుని బందోబస్తు నిర్వహించారు. ఏపీ వైపు వాహనాలకు రాకుండా ఆ రాష్ట్ర పోలీసులు అడ్డుకుంటున్న పరిస్థితి. తాత్కాలిక విద్యుత్‌తో ఏపీ అధికారులు దౌర్జన్యంగా కుడి కాల్వకు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేటు ద్వారా గంటకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల జరుగుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్‌కు చేరుకునే అవకాశం ఉంది. దీంతో తెలంగాణ ఆయకట్టు రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు దగ్గర గురువారం తెల్లవారుఝామున ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ పోలీసులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చి నీటి విడుదలకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా బుధవారం అర్ధరాత్రి దాటాక అక్రమంగా ప్రాజెక్టులోనికి చొరబడి డ్యామ్‌కు ముళ్లకంచె పెట్టారు. సాగర్ ప్రాజెక్టుకు ఉన్న 26 గేట్లలో సగ భాగం.. అంటే 13వ గేట్ వరకు ప్రాజెక్టు తమ పరిధిలోకి వస్తుందని ఏపీ పోలీసులు వాదిస్తున్నారు. నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు దాదాపు 500 మంది దాకా పోలీసు సిబ్బందితో నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చారు. వారిని డ్యామ్ కు కాపలాగా ఉన్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందిపై దాడి చేసి.. వారి మొబైల్ ఫోన్లు కూడా లాక్కున్నారు. 13వ గేట్ వద్దకు చేరుకొని ముళ్ల కంచె పెట్టి.. డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు.. ఏపీ పోలీసులు.

సాగర్ నుంచి నీటిని విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. పల్నాడు జిల్లాలో భారీగా మోహరించి రాత్రి సమయంలో సాగర్ కు వెళ్లారు. సాగర్ వద్ద మీడియాపై పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి జులుం ప్రదర్శించారు. మీడియా ప్రతినిధుల ఫోన్లు కూడా ఏపీ పోలీసులు లాక్కున్నారు. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఏపీ పోలీసులు వెళ్లడంపై ఉత్కంఠ నెలకొని ఉంది. సాగర్ డ్యాంపై పోలీసుల హడావిడిపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. సాగర్ డ్యాంపై పోలీసుల డ్రామా కేసీఆర్ పనే అని విమర్శించారు. ఓడిపోతున్నారని కేసీఆర్ కి అర్థమై తెలంగాణ సెంటిమెంట్ రగిలిస్తున్నారని ఆరోపించారు. ఇన్ని రోజులు లేని హడావిడి పోలింగ్ రోజే ఎందుకు అవుతోందని అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ, ఏపీ పోలీసులు కలిసి చేసే డ్రామాలు ఎవరూ నమ్మవద్దని కోరారు. తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ఎన్నికల కోసం వాడుతున్నారు. కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని.. 90 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కోమటిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్ డ్యాం వద్ద జరుగుతున్న హైటెన్షన్ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ స్పందించారు. రాజకీయ నేతలు ఎవరూ ఆ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని అన్నారు. డ్యాం దగ్గర జరుగుతున్న వ్యవహారాన్ని పోలీసులు చూసుకుంటారని చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

- మొరాయించిన చోట ఇవిఎంల మార్పు
- 1 గంట వరకూ 36.68 శాతం మేర పోలింగ్
- అత్యధికంగా మెదక్ జిల్లాలో 50.8 శాతం పోలింగ్
- కవిత, రేవంత్‌లపై ఫిర్యాదులు అందాయన్న వికాస్ రాజు

హైదరాబాద్,నవంబర్30((అక్షరంన్యూస్)

:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని సీఈఓ వికాస్ రాజ్ అన్నారు. కొన్ని చోట్ల ఈవీఎంల సమస్య వస్తే.. అక్కడ కొత్తవి మార్చినట్లు చెప్పారు. అర్బన్ ఏరియాల్లో ఇంకా పోలింగ్ శాతం పెరగాలని అన్నారు. ఇక నుంచి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 11 గంటల వరకు 20.64శాతం పోలింగ్ నమోదయిందని, రూరల్‌లో కూడా పోలింగ్ శాతం బాగానే ఉందన్నారు.పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. మధ్యాహ్నం 1 గంటల వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 36.68 శాతం మేర పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అత్యధికంగా మెదక్ జిల్లాలో 50.8 శాతం పోలింగ్ నమోదుకాగా.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 20.79 శాతం పోలింగ్ నమోదైంది. ఆదిలాబాద్‌లో 41.88

శాతం, భద్రాద్రిలో 39.29 శాతం, హన్మకొండలో 35.29 శాతం, జగిత్యాలలో 46.14 శాతం, జనగామలో 44.31 శాతం, భూపాలపల్లిలో 49.12 శాతం, గద్వాల్‌లో 49.29 శాతం, కామారెడ్డిలో 40.78 శాతం, కరీంనగర్‌లో 40.73 శాతం, ఖమ్మంలో 42.93 శాతం, ఆసిఫాబాద్‌లో 42.77 శాతం, మహబూబాబాద్‌లో 46.89 శాతం, మహబూబ్‌నగర్‌లో 44.93 శాతం, మంచిర్యాలలో 42.74 శాతం, మేడ్చల్‌లో 26.70 శాతం, ములుగులో 45.69 శాతం, నాగర్ కర్నూల్‌లో 39.58 శాతం, నల్గొండలో 39.20 శాతం, నారాయణపేటలో 42.60 శాతం, నిర్మల్‌లో 41.74 శాతం, నిజామాబాద్‌లో 39.66 శాతం, పెద్దపల్లిలో 44.49 శాతం, సిరిసిల్లలో 39.07 శాతం, రంగారెడ్డిలో 29.79 శాతం, సంగారెడ్డిలో 42.17 శాతం, సిద్దిపేటలో 44.35 శాతం, సూర్యాపేటలో 44.14 శాతం, వికారాబాద్‌లో 44.85 శాతం, వనపర్తిలో 40.40 శాతం, వరంగల్‌లో 37.25 శాతం, యాదాద్రిలో 45.07 శాతం మేర పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇక అక్కడక్కడ చిన్నచిన్న ఘర్షణలు జరిగాయని, అలా గొడవలు జరిగిన ప్రతి కంప్లైంట్స్‌పై డీఈఓను రిపోర్ట్ అడినట్లు వికాస్ రాజు తెలిపారు. అలాగే ఎంఎల్‌సీ కల్వకుంట్ల కవిత, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కంప్లైంట్స్ వచ్చాయని చెప్పారు. డీఈఓ రిపోర్ట్ ఆధారంగా కోడ్ ఉల్లంఘించినట్లు తెలిస్తే ఎఫ్ఐఆర్ (ఈఎఫీ) రిజిష్టర్ చేస్తామన్నారు. అయితే, కవిత వ్యాఖ్యలపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు అయిందని వికాస్ రాజ్ తెలిపారు. మరోవైపు తెలంగాణ సీఈవో వికాస్‌రాజ్‌తో బీఆర్ఎస్ లీగల్ సెల్ భేటీ అయ్యింది. సైలెంట్ పీరియడ్‌ను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వాయిలెట్ చేశారని ఫిర్యాదు చేసింది. సీఈవోతో భేటీ అనంతరం లీగల్ సెల్ హెడ్ సోమా భరత్ మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. సైలెంట్ పీరియడ్‌లో రాజకీయ నాయకులు మాట్లాడొద్దని చట్టం ఉందన్నారు. గుళ్లను, ప్రార్థనా మందిరాలను రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు వాడుకున్నారని ఆరోపించారు. ఓటు వేసి ఓటర్లను ప్రలోభపెట్టేలాగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు చట్టాన్ని ఉల్లంఘించినట్లే అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై సీఈఓ, ఈసీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేటీఆర్ పేరుతో ఏ1 ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేటీఆర్ పేరుతో తప్పుడు ప్రచారం చేయబోతున్నామని డీజీపీకి ముందుగానే ఫిర్యాధు చేసామని.. తాము చేసిన గంటకే ఫేక్ వీడియో బయటకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేరాలు చేసే నాయకులు ఎక్కువగా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డికి తెలిసే ఫేక్ వీడియోలు బయటకు వచ్చాయని సోమా భరత్ ఆరోపించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న రామగుండం ఎమ్మెల్యే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇతరులు







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 30/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో భాగంగా గురువారం రామగుండం నియోజకవర్గం లోని ఆయా పోలింగ్ కేంద్రాలలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇతరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ తన కుటుంబ సభ్యులతో సహా చంద్రశేఖర్ నగర్ 37వ డివిజన్ లోని గుడ్ మార్నింగ్ గ్లామర్ స్కూల్ 164 నెంబర్ పోలింగ్ బూత్ లోని పోలింగ్ కేంద్రంలో వరుస క్రమంలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.రామగుండం లోని 29 పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు.ప్రతీ ఒక్కరు రాజ్యాంగ బద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రామగుండం అభివృద్ధి దిశగా సరైన నాయకున్ని ఎంచుకోవాలని ప్రజలను కోరారు. రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ తన కుటుంబంతో సహా పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు డి.ఎస్.పి అభ్యర్థి అంబటి నరేష్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.అదేవిధంగా పోటీలో ఉన్న ఇతర స్వతంత్ర అభ్యర్థులు వారి వారి ఓటు హక్కును ఆయా పోలింగ్ కేంద్రాల్లో వినియోగించుకున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటింగ్ సరలి ఏ విధంగా జరుగుతుందో పోలింగ్ బూత్లను సందర్శించి పరిశీలించారు.గురువారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ముగిసే సమయానికి 66.83% పోలింగ్ శాతం నమోదయింది.పోలింగ్ ముగియడం తో మంథని జేఎన్టీయూ సెంటర్ కాలనీ లోని యూనివర్సిటీ కాలేజీ లో ఓట్ల లెక్కింపు జరగనుంది ఆరోజు అభ్యర్థుల బాధ్యతవ్యం తేలనుంది.

## ఓటు హక్కు వినియోగించుకున్న దాసరి కుటుంబ సభ్యులు

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ లోని మిషన్ హై స్కూల్ సెంటర్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు దాసరి సతీమణి దాసరి పుష్పలతా రెడ్డి తనయుడు కోడలు మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి లతో కలిసి ఆయన ఓటుని వేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన పౌరులందరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను అని అన్నారు నా కుటుంబ సభ్యులందరితో కలిసి నేడు ఓటు హక్కును వినియోగించుకున్నానని ప్రజలు స్వచ్ఛద్దంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవలని సూచించారు గత పది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని చూసి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**- 81.25శాతం ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు.**

**నాగర్ కర్నూల్ నవంబర్ 30(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా లో శాసనసభ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మొత్తం 81.25శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 82.23శాతం.అచ్చంపేట నియోజకవర్గంలో 78.16శాతం కొల్లాపూర్ నియోజక వర్గంలో 82.75శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు మర్రి జనార్ధన్ రెడ్డి తిమ్మాజిపేట మండల పరిధిలోని తన స్వంత గ్రామమైన నేరళ్ళపల్లిలో ఓటుహక్కును వినియోగించుకున్నారు కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు ప్రముఖ కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తెల్కపల్లి మండల పరిధిలోని గౌరారంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు జిల్లా లో ని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఉదయం నుంచే బారులుతీరి ఓటుహక్కును వినియోగించుకున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ బిబి పాటిల్



**మద్నూర్ /నవంబర్ 30(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్ తన ఓటు స్వగ్రామం సిర్పూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు వేయడం జరిగింది. గురువారం రోజున ఎంపీ బిబి పాటిల్ సతీమణి అరుణ పాటిల్ ఓటు హక్కును వినియోగించడం జరిగింది. ఎంపీ తో పాటు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్, శంకర్ పటేల్, యువ రాజకీయ నాయకుడు అక్షయ్ పాటిల్, ఎంపీ వాగ్మారె లక్ష్మి బాయి ఓటును సద్వినియోగం చేస్కోవడం జరిగింది. ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సారి ప్రతి గ్రామాలలో ఓటు శాతం పెరగడం జరిగిందని తెలిపారు. జుక్కల్ బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే వైపు అన్ని వర్గాల ప్రజలు మొగ్గు చూపుతూ అయన విజయంలో భాగస్వామ్యం కావడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే గా హన్మంత్ షిండే భారీ మెజారిటీతో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం లో మూడవ సారి బి. ఆర్. ఎస్. ప్రభుత్వం అధికారంలోకి రావడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా కెసిఆర్ బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు ప్రజలు కోరుకునే పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. జహిరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగడం జరిగిందని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్!

**శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 30(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలంలో అన్ని గ్రామాల్లో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం ఏడు గంటల నుండి ఓటర్లు పోలింగ్ తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుఉన్నారు.అక్కడక్కడ కొద్దిసేపు ఈవీఎంలు మోరారించడంతో పోలింగ్ ఆలస్యంఅయింది.అన్ని గ్రామాల్లో ఓటర్లు ఉత్సాహంగా క్యూ లైన్ లో బార్లు తీరి కనిపించారు.మండలంలో 24 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి.మండలంలోని చింతలపల్లి,గ్రామంలో ఒకే పోలింగ్ బూత్ ఉండడంతో ఉదయం నుండి రాత్రి వరకు రద్దీ కొనసాగింది.రెండు పోలింగ్ కేంద్రాలు ఉంటే ఇబ్బంది ఉండేది కాదని ఓటర్లు వాపోయారు.పోలింగ్ కేంద్రాల్లో ను వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు సందర్శించి పోలింగ్ సరళి ని పరిశీలించారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రాలను సందర్శించి,పోలీస్ బందోబస్తును పరిశీలించారు.తాసిల్దారు అనుపమ,ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి అధికారులు,విధులు నిర్వహించారు.




## ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు హక్కు వినియోగం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 30 అక్షరం న్యూస్ :**

మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నూనె రాజేశం తన ఓటును తన స్వగ్రామమైన రామగిరి మండలం లద్దనాపూర్ లో ఓటు వేయడం జరిగింది... ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు...



## ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 30 అక్షరం న్యూస్:** పెద్దపల్లిలోని రంగంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నంబర్ 79 నందు ఓటు హక్కు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్!

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 30 (అక్షరం న్యూస్):** గంగారం మండలంలో అన్ని గ్రామాల్లో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం ఏడు గంటల నుండిఓటర్లు పోలింగ్ తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుఉన్నారు.అక్కడక్కడ కొద్దిసేపు ఈవీఎంలుమో రారించడంతో పోలింగ్ ఆలస్యంఅయింది.అన్ని గ్రామాల్లో ఓటర్లు ఉత్సాహంగా క్యూ లైన్ లో బార్లు తీరి కనిపించారు.మండలంలో 32 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో 937 పైచీ లుకు ఓట్లకు గాను ఒకే పోలింగ్ బూత్ ఉండడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. రెండు బూతులు ఉంటే మాకు ఇబ్బంది ఉండేది కాదని ఓటర్లు వాపోయారు. పోలింగ్ కేంద్రాల్లో ను వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు సందర్శించి పోలింగ్ సరళి ని పరిశీలించారు. గూడూరు సి ఐ ఫణిధర్ ఎన్నికల నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలీస్ బందోబస్తును పరిశీలించారు.గంగారం తాసిల్దారు రాము ఎంపీడీవో అపర్ణ గంగారం ఎస్సై దిలీప్ అధికారులువిధులు నిర్వహించారు.



## మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత

**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ నవంబర్ 30(అక్షరం న్యూస్):** గంగారం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు లభించిన యువత అత్యంత ఉత్సాహంతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఉన్నత విద్యను అభ్యసించడానికి కోసం వివిధ ప్రాంతాల్లో ఉంటున్నామని ఓటు కోసం ఒకరోజు ముందే స్వగ్రామానికి చేరుకున్నామన్నారు ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో సుపరిపాలన అందించే వ్యక్తులను ఎన్ను కోవడం తమ బాధ్యత అన్నారు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని వారు అన్నారు. తొలుత ఓటు వినియోగించుకున్న వారిలో దుర్గం రజిత మలోత్ ప్రశాంత గుమ్మరి సౌజన్య సతీష్ సునారి రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన హన్మంత్ షిండే

**మద్నూర్ /నవంబర్ 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జుక్కల్ బి. ఆర్. ఎస్. అభ్యర్థి గా హన్మంత్ షిండే తన ఓటు స్వగ్రామం డోన్ గావ్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేయడం జరిగింది. గురువారం రోజున హన్మంత్ షిండే తన సతీమణి శోభవతి తో కలిసి ఓటు హక్కును సద్వినియోగం చేస్కోవడం జరిగింది. బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలు కారు కు మద్దతు ఇవ్వడం తో వారి యొక్క ఆశీర్వాదం తో జుక్కల్ నియోజక వర్గం నుండి వరుసగా 4వ సారి విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు. 3వ సారి కూడా బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఒంటరిగా మెజారిటీ సాధించి అధికార పగ్గాలు ముఖ్య మంత్రి కెసిఆర్ బాధ్యతలు చేపట్టడం జరగడం ఖాయం అని తెలిపారు. గ్రామాలలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు సద్వినియోగం చేసుకొని పోలింగ్ శాతన్ని పెంచడం జరిగిందని తెలిపారు.



## తొలి ఓటు హక్కు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** వెల్గటూర్ మండల కేంద్రంలో తొలి ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు.

# ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్‌కే పట్టం కట్టనున్నారు





- కేసీఆర్ మేనిఫెస్టో సంక్షేమ పథకాలను ఆలోచించి ఓటేసిన ప్రజలు.
- గోదావరిఖని జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 30/అక్షరం న్యూస్:** తెలంగాణలో రాష్ట్ర ప్రజలు గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టనున్నారని దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని దానిని గమనిస్తూ కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టో లోని మరికొన్ని సంక్షేమ పథకాలను ఆలోచించి ప్రజలు చూచి ఆలోచించి ఓటు వేశారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు మీడియాతో మాట్లాడారు ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలు మహిళలు బిఆర్ఎస్ వైపే నిలిచారని ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు మరో ఐదు సంవత్సరాలు చేపట్టబోయే అనేక పథకాలను ప్రజలు గమనించి బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేశారని అన్నారు రామగుండం నియోజకవర్గం సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ ఎన్నో హక్కులను డిమాండ్లను నెరవేర్చాలని లాభాల వాటా 32 శాతం ఇచ్చారని కార్మికులు టిఆర్ఎస్కే పట్టం కట్టారని ఓట్లు వేశారని లబ్ధిదారులు మహిళలు వృద్ధులు వికలాంగులు కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేసేందుకు పోలింగ్లో ఓట్లు వేశారని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలు కేసీఆర్ సంక్షేమవైపే మొగ్గు చూపారని డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులో టిఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు మంత్రితోపాటు రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరు కంటి చందర్ బి ఆర్ ఎస్ నాయకులు చిప్ప రాజేశం మూల విజయ రెడ్డి పి.టి స్వామి తదితరులు పాల్గొన్నారు.





## తొలి ఓటు హక్కును వినియోగించుకున్న యువతీ



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 30 అక్షరం న్యూస్:** పెద్దపల్లిలోని రంగంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన మొదటి ఓటు హక్కును పోనగంటి నిశ్చల.వినియోగించుకున్నారు. ఈసారి ఎన్నికలలో యువత ఓటింగ్ నమోదు గణనీయంగా పెరిగిపోయింది. ఎన్నికల ఫలితాలు యువత ఓట్ల ప్రభావం చూపనుంది.

## ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్న యువత



**పరకాల/ హనుమకొండ/ నవంబర్ 30, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణంలో నియోజకవర్గ ఎన్నికలలో యువత భారీగా ఎన్నికల్లో పాల్గొన్నారు. మొదటిసారి ఎన్నికల్లో ఓటు వినియోగించుకుంటున్న యువత సంతోషంతో తమ ఓటును స్వచ్ఛందంగా తమకు నచ్చిన నాయకునికి ఓటు వేశామని తెలిపారు. పరకాల పట్టణం చెందిన డాక్టర్ శౌర్య రెడ్డి మొదటి ఓటును వేసినందుకు తన సంతోషాన్ని పంచుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో తన ఓటును ప్రజాస్వామ్యుతంగా అభివృద్ధికి పట్టం కట్టే విధంగా ఓటు వేశానని ఈ సందర్భంగా శౌర్య రెడ్డి తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నాయిని..



**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోచమ్మకుంట పోలింగ్ కేంద్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తన సతీమని నాయిని నీలిమా రెడ్డితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అది మన అందరి బాధ్యత అని, ఆలస్యం చేయకుండా ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని అన్నారు.

## ఓటు పై ఆసక్తి చూపిన కొత్త ఓటర్లు..



**శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 30(అక్షరం న్యూస్):** కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ, యువకులు గురువారం ఓటును సద్వినియోగం చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలు దాటిన యువతి,యువకులకు ఎన్నికల అధికారులు ఓటు హక్కు కల్పించారు.కేశవపట్నం,కాచపూర్ కు చెందిన మాతంగి అక్షిత,కొత్తపెల్లి లతాశ్రీ, దీప్తి అనే విద్యార్థినిలు,ఓటు హక్కు వినియోగించుకొని, మాట్లాడారు.ఎన్నికల సంఘం ఓటు హక్కు కల్పించడం సంతోషంగా ఉందన్నారు.కొత్తగా వచ్చిన ఓటును వినియోగించుకొని సంతోషం వ్యక్తపరిచారు.

## కుటుంబ సమేతంగా...

**ఓటు హక్కును వినియోగించుకున్న పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరమణ రావు**

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 30 అక్షరం న్యూస్:** ఎలిగేడు మండలంలోని తన స్వంత గ్రామం అయినా శివపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# ధర్మారంలో దొంగ ఓటు నమోదు

- రెండు చోట్ల ఒకే వ్యక్తి ఓటు
- గుర్తించిన కాంగ్రెస్ నాయకుడు
- ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 30 అక్షరం న్యూస్:** బొట్లవనపర్తి గ్రామానికి చెందిన ఆకారి సత్యం అదే గ్రామంలోని 158 పోలింగ్ బూత్ లో ఓటు వేసి వేళికి అంటించిన సిరా చేరిపివేసి, మళ్ళీ ధర్మారంలోని 134 పోలింగ్ బూత్ లో రెండవసారి ఓటు వేసాడు. ధర్మారం పోలింగ్ కేంద్రం బయట కాంగ్రెస్ నాయకుడు ఓరేం చిరంజీవి అతనిని గుర్తించి క్రాస్ వెరిఫై చేసుకుని ఎన్నికల కమిషన్ కు సంబంధించిన ఫిర్యాదుల యాప్ సివిజిల్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎన్నికల అధికారులు వనపర్తి వెళ్లి అక్కడ అతను వేసిన ఓటు చెక్ చేసుకుని, ధర్మారంలో 134 బూత్ లో చెక్ చేశారు. రెండు చోట్లా ఓటు వేసినట్లు నిర్ధారించుకున్న ఎన్నికల అధికారులు ధర్మారం పోలీసు స్టేషన్ లో ఆకారి సత్యం పై ఎన్నికల అక్రమాల ఫిర్యాదు చేయడానికి వెళ్లారు.




# మూడు అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి

- కొన్నిచోట్ల చిన్నచిన్న ఘటనలు
- ప్రజల తీర్పుపై ఉత్కంఠ
- ప్రత్యర్థుల గుండెల్లో గుబులు
- ఎమ్మెల్యే అభ్యర్థులు,పౌరులు ఓటు వేసారు









**మంచిర్యాలబ్యూరో,నవంబరు30,(అక్షరం న్యూస్) :** గత రెండు నెలలుగా కొనసాగిన ఎన్నికల ప్రచారం పర్వం ముగియడంతో ఈ నెల-30న నిర్వహించిన అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల,చెన్నూరు,బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలలో గురువారం ప్రశాంతంగా ముగిసాయి.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంకా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరోజు ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లలో ఆ మూడు నియోజకవర్గాలలోని ఓటు హక్కు కలిగిన పౌరులు అందరు వాళ్ళ యొక్క అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకున్నారు.ఆ నేపథ్యంలోనే మంచిర్యాల,బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలలో కొన్నిచోట్ల చిన్నచిన్న సంఘటనలు చోటుచేసుకున్నాయి.బెల్లంపల్లి నియోజకవర్గంలో ఓటు వేయమని కాసిపేట మండలంలోని వరిపేట గ్రామస్తులు ఆ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కొన్ని గంటలు ఎన్నికలను బహిష్కరించారు.అలాగే మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని గవర్నమెంట్ కాలేజ్ వద్ద ఒక పోలింగ్ బూతులో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో కొంత ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.అదేవిధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొడుకు విజిత్ రావును కూడా పోలింగ్ స్టేషన్ నుంచి బయటకు వెళ్లాలని అక్కడి ప్రజలు అడ్డుకున్నారు.ఆ తరుణంలో ఓటు హక్కు కలిగిన ఆ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని ప్రజలు ఆరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాగిన పోలింగ్కు అధిక సంఖ్యలో హాజరై సంబంధిత పోలింగ్ బూతులలో ఓటు వేయడం కనిపించింది.ఆ పోలింగ్లో మధ్యాహ్నం వరకు 70 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారుల ద్వారా తెలిసింది.ఆరోజు ఉదయం నుంచి పోలింగ్ బూతుల వద్ద ప్రజలు బారులు తీరులై కనిపించారు.ఆ నేపద్యంలో పోలింగ్ బూత్ కు కొంత దూరంలో ఉన్న కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి బీఎస్పీ డిఎస్పి స్వతంత్ర అభ్యర్థుల యొక్క కార్యకర్తలు ఆ పార్టీలకు సంబంధించిన గుర్తులకు ఓటు వేయాలని కోరడం కనిపించింది.ఆ తరుణంలో ఎక్కువ సంఖ్యలో ఓటర్లు వాళ్ల యొక్క పోలింగ్ స్టేషన్ లకు చేరుకొని ఓట్లు వేయడంతో ఓటర్ల యొక్క నాడిని గుర్తించడం కష్టమై ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు ఆ పార్టీల యొక్క నాయకుల గుండెల్లో గుబులు కనిపించింది.ముఖ్యంగా ప్రజల ఓట్లతో గెలిచే పార్టీ కన్నా ఓడిపోయే పార్టీ నాయకుల్లో ప్రజల తీర్పు ఏ విధంగా ఉంటుందో తమ భవిష్యత్తు ఏంటో అని అర్థం కాని విస్మయంతో కనిపించారు.ఆ సందర్భంగా మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధానంగా నువ్వా నేనా అనే విధంగా పోటీ బరిలో ఉన్న కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న నడిపెల్లి దివాకర్ రావు,బిజెపి నుంచి పోటీ చేస్తున్న వేరబెల్లి రఘునాథ్ లు వాళ్ళ యొక్క ఓటును సద్వినియోగం చేసుకున్నారు.అలాగే చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న గడ్డం వివేక్ వెంకటస్వామి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్,బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్,బీఎస్పీ అభ్యర్థి దాసరపు శ్రీనివాస్ లు కూడా సంబంధిత వాళ్ళ యొక్క పోలింగ్ స్టేషన్లో ఓటు వేశారు.అదేవిధంగా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుర్గం చిన్నయ్య,బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి ఇంకా మంచిర్యాల కలెక్టర్ భదావత్ సంతోష్ దంపతులు సైతం ఆనాడు జరిగిన ఎన్నికల పోలింగ్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.అంతేకాకుండా ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఆ మూడు నియోజకవర్గాలలో వాళ్లకు సంబంధించిన నియోజకవర్గాలలో ఓటు వేయడం జరిగింది.ఆ నేపథ్యంలోనే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎలక్షన్ డ్యూటీ ఆఫీసర్స్,పోలీస్ అధికారులు,ప్రభుత్వ అధికారులు పోలింగ్ బూత్ల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.ఏది ఏమైనా కూడా ఓటర్లు పట్టుదలతో ఈ దఫా జరిగిన ఎన్నికలలో ఓట్లు వేసినట్లు తెలుస్తుంది.ఆ ఓటరు మహాశయుల యొక్క తీర్పు కూడా ఈ సారి రికార్డు బద్దలు కొట్టే విధంగా ఉండ బోతుందని చెప్పడంలో అసలు సందేహం లేదు.ఆ సమయంలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ముగియడం కనిపించింది.కాగా మరిన్ని వివరాలతో అక్షరం దినపత్రిక అండ్ టీవీ వెబ్ న్యూస్ ఫ్లాష్..ఫ్లాష్ అప్డేట్స్ తో మళ్ళీ కలుద్దాం..

# కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సతీమణితో సర్పంచ్ వాగ్వివాదం

**శంకరపట్నం/ కరీంనగర్/ (అక్షరం న్యూస్):** మానకొం డూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధతో కాచాపూర్ సర్పంచ్ కొంద్ర రాజయ్య వాగ్వివాదం దిగిన సంఘటన జరిగింది.గురువారం శంకరపట్నం మండలం లో జరుగుచున్న పోలింగ్ సర్వేను తెలుసుకునేందుకు డాక్టర్ కవ్వంపల్లి అనురాధ వచ్చారు.మండలంలోని కాచాపూర్ పోలింగ్ కేంద్రా నికి కవ్వంపల్లి అనురాధ పరిశీలనకు రావడంతో సర్పంచ్ కోంద్ర రాజ య్య,ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకు లు పోలింగ్ కేంద్రం చేరుకొని వాదనకు దిగడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొల్పింది.అక్కడే ఉన్న పోలింగ్ సిబ్బంది చేరుకొని సర్పంచి,ఉప సర్పంచ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులను పోలింగ్ కేంద్రం నుండి బయటికి పంపించడంతో వివాదం సద్దుమణిగింది.